## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:344 | గురువారం జులై 17 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు చేస్తాం



పెద్దపల్లి: మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పెద్దపల్లిలో ఏర్పాటుచేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం.

2 లో

## నిమిష కేసులో కొత్త మలుపు

» బ్లడ్‌మనీకి అంగీకించేది లేదన్న మృతుడి సోదరుడు
» న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడి
» ఆమెకు శిక్ష పడాల్సిందేనని డిమాండ్



2 లో



## తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

### ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం

» సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ
» ఇచ్చిపుచ్చుకునే వాతవరంలో చర్చలు జరిగాయన్న నిమ్మల

వివరాలు 2 లో..

## బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

» అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే
» కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ
» టెలిమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకరాం
» సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

మిగతాది 2లో

## సవాళ్లు విసరడం... పారిపోవడం రేవంత్ నైజం

చర్చలకు రమ్మని సవాళ్లు విసరడం..పారిపోవడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపైకేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు,



2లో..

## విదేశాలకు యువత అక్రమ రవాణా..

### 23 మంది అరెస్టు: విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి

విశాఖపట్నం: మానవ అక్రమ రవాణా చేస్తోన్న పలువురిని విశాఖ పోలీసులు అరెస్టు చేశారు. కాంబోడియా, మయన్మార్, థాయ్‌లాండ్, లావోస్ వంటి దక్షిణాసియా దేశాలకు యువతీయువకులను తరలిస్తున్న ముఠాలు, సైబర్ నేరాల కేంద్రాలపై విశాఖ సీపీ శంకబ్రత బాగ్చి చొరవతో ఉక్కుపాదం మోపారు. ఉద్యోగం పేరుతో నిరుద్యోగుల్ని విదేశాలకు అక్రమ రవాణా చేస్తోన్న పలువురిని అరెస్టు చేశామని, వారి చేతుల్లో మోసపోయిన 85 మంది అమాయకుల్ని స్వదేశానికి సురక్షితంగా రప్పించామని సీపీ తెలిపారు. "కొందరు ఏజెంట్లు డేటా ఎంట్రీ ఉద్యోగం, రూ.లక్షల్లో జీతం అంటూ ఆశచూపి,




2లో

# సంపాదకీయం

## మోదీ వారసుడిపై చర్చ అవసరమా?

డెబ్బైతొమ్మిదేళ్ల ట్రంప్ ఉదయాన్నే ఏ ట్వీట్ చేస్తారా అని ప్రపంచమంతా ఎదురు చూస్తుందని, కొద్ది పదాల్లో ఆయన వెల్లడించే అభిప్రాయాలు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు, ప్రభుత్వాల విధానాలనూ ప్రభావితం చేస్తున్నాయని విదేశాంగ వ్యవహారాల నిపుణుడు ఒకరు వ్యాఖ్యానించారు. పెద్ద నోట్ల రద్దును ప్రకటించి అరగంటలో భారత ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసిన, వ్యవస్థలపై పట్టుబిగించిన నరేంద్రమోదీకి వచ్చే సెప్టెంబర్‌లో 75 ఏళ్లు నిండనున్నాయి. పరిపూర్ణ ఆరోగ్యవంతుడుగా కనిపించే మోదీ గురించి తెలియని భారతీయుడు ఇప్పుడు ఈ దేశంలో ఎక్కడా ఉండడు. అయిదుసార్లు రష్యా అధ్యక్షుడుగా గెలిచిన 74 ఏళ్ల పుతిన్ వర్తమాన ప్రపంచ శక్తిమంతమైన నాయకుల్లో ఒకరు. 75 సంవత్సరాలు ఇప్పటికే నిండిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇవాళ క్వాంటం వ్యాలీ గురించి మాట్లాడుతున్నారు. ప్రభుత్వ విధానాలే దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దుతాయని, 70 సంవత్సరాల వయసులో ప్రధాని అయిన పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు అమలు చేయాలని నిర్ణయించకపోతే ఇవాళ దేశం అభివృద్ధి పథంలో పయనిస్తూ ఉండేది కాదని మంగళవారం చంద్రబాబు ఢిల్లీలో పీవీ స్మారకోపన్యాసం వెలువరిస్తూ చెప్పారు. దేశ రాజకీయాలను, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసేందుకు నాయకుల వయసుతో నిమిత్తం ఉండదని, ప్రజల అవసరాలు, ప్రయోజనాలకు అనుగుణంగా నాయకులు క్రియాశీలంగా ఉన్నంతకాలం వారు తమ రాజకీయ జీవితంలో కొనసాగుతూనే ఉంటారని చెప్పేందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి.

అయినప్పటికీ ప్రజా జీవనంలో ఉన్నవారు 75 సంవత్సరాలు పూర్తయిన తర్వాత ఇతరులకు అవకాశం కల్పించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్ ఇటీవల అన్నమాటలు తీవ్ర చర్చను ఎందుకు ప్రేరేపిస్తున్నాయి? రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అంటే బీజేపీ మాతృసంస్థ. బీజేపీలో ఉన్న అగ్రనాయకులంతా 'సంఘ్' నుంచి వచ్చినవారే. 'ఒక్కసారి స్వయం సేవకుడైతే జీవితాంతం స్వయం సేవకుడే' అని దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి సగర్వంగా ప్రకటించారు. గత ఏప్రిల్ తుదినాళ్లలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాగపూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయానికి వెళ్లినప్పుడు స్వయం సేవకులను ఉద్దేశించి మాట్లాడుతూ 'మనం..' అనే పదాన్ని ఉపయోగించారు. తాను స్వయం సేవకుడిని కాదని మోదీ ఎప్పుడూ అనలేదు.

ఇంతకూ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై చర్చిస్తున్నది ఎవరు అన్నది ప్రధానం. భాగవత్ అలా ప్రకటించగానే కాంగ్రెస్ నేతలు సంబరపడిపోయారు. తన మనుగడకు మోదీ ఎంత ప్రమాదకరమో కాంగ్రెస్ భావిస్తున్నందువల్లే ఆ పార్టీ నాయకులు సంబరాన్ని ప్రకటించా రనడంలో అతిశయోక్తి లేదు. 2014లో మోదీ ప్రధానిగా ఎన్నికైనప్పటి నుంచీ కాంగ్రెస్ జీవన్మరణ సంఘర్షణ చేస్తూనే ఉన్నది. ఒకో రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోతూ వస్తోంది. మోదీని ఢీకొనడానికి బలమైన రాజకీయ కార్యాచరణ ఎలా నిర్మించాలా అన్న విషయం కాంగ్రెస్ నేతలకు అంతుపట్టడం లేదు. మోదీనే కాదు, ఆయన మూలంగా విస్తరిస్తోన్న భావజాలాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ భావజాలం కాంగ్రెస్ కానీ, ఇతర ప్రతిపక్షాలు కానీ, వామపక్ష మేధావులు కానీ ఇంకా సమకూర్చుకోవాల్సి ఉన్నది. అందువల్ల తాము ఓడించలేని మోదీని సంఘ్ పరివార్ పక్కకు తప్పిస్తుందని ఆశపడడంలో అర్థం లేదు. మోదీ ఉన్నా, లేకపోయినా మోదీ ఒక మహాశక్తిగా రూపొందడానికి కారణమైన భావజాలాన్ని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు శక్తులు ఎలా ఎదుర్కోగలవా అని సామాజిక విశ్లేషకులు ఆలోచిస్తున్నారు. 82 ఏళ్లు నిండిన మల్లికార్జున ఖర్గేని పార్టీ అధ్యక్షుడుగా, 78 ఏళ్ల వయసులో సోనియాను రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగిస్తున్న కాంగ్రెస్ ఇతర పార్టీల నేతల వయసు గురించి మాట్లాడడం అసమంజసంగానే ఉంటుంది.

మోదీ స్వయం సేవకుడే. అంతమాత్రాన మోహన్ భాగవత్ వ్యక్తం చేసిన అభిప్రాయం మోదీకి కూడా వర్తిస్తుందని అనడానికి వీల్లేదు. బహుశా, భాగవత్ స్వయంగా తన గురించి ఈ అభిప్రాయం వ్యక్తం చేసి ఉండవచ్చు. ఆయనకు కూడా సెప్టెంబర్‌లోనే 75 ఏళ్లు పూర్తి కానున్నాయి. గత ఏప్రిల్‌లో మోదీ నాగపూర్‌కు వెళ్లినప్పుడు ఆయనను పదవీ విరమణ చేయమని సంఘ్ అడిగిందని శివసేన నేత సంజయ్ రౌత్ చెప్పారు.

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

మొదటి పేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు.

కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం-

బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్టుల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

మొదటి పేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ- కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలిమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ- సందర్భంగా టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

## నిమిష కేసులో కొత్త మలుపు

మొదటి పేజీ తరువాయి

యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. తాము ఎలాంటి బ్లడ్ మనీని అంగీకరించమన్నారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం అని పోస్ట్ చేశారు. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటు-ంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటు-ంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటు-ంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కో) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఇక నిమిషకు బతికే అవకాశాలు లేవని ఆందోళన వ్యక్తం అవుతోంది.

## సవాళ్లు విసరడం... పారిపోవడం రేవంత్ నైజం

మొదటి పేజీ తరువాయి

లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు- పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. రేవంత్‌కు దమ్ముంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండని చురకలు అంటించారు. చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు. మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటు-న్నారని ఫైరయ్యారు. నాగార్జునసాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీ-ఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీ-ఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు. రాజకీయాల్లో తిట్లు- వాడడం తమకు ఇష్టం లేదని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు- మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.

## విదేశాలకు యువత అక్రమ రవాణా..

### 23 మంది అరెస్టు: విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి

మొదటి పేజీ తరువాయి

ఆకర్షణీయమైన ప్రకటనలతో యువతను మోసం చేసి ఉచ్చులో పడేస్తున్నాయి. నిరుద్యోగ యువతను నమ్మిస్తూ విదేశాల్లోని చైనా ఆధారిత సైబర్ స్కామ్ కంపెనీల్లో నేరాలు చేయించడానికి తరలిస్తున్నారు. అలా వచ్చిన యువతీయువకులతో చైనాకు చెందిన పలు స్కామ్ కంపెనీలు ఫేక్ ప్రొఫైల్ సృష్టించి సోషల్‌మీడియాలో టార్గెటెడ్ వ్యక్తులకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపిస్తారు. నమ్మిన వారి నుంచి పెట్టుబడులు, టాస్క్ గేమ్స్, డిజిటల్ అరెస్ట్, హనీట్రాప్, ఫిషింగ్ లింక్స్ పద్ధతుల్లో డబ్బులు కాజేస్తారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగానే అక్కడికి వెళు తున్నారు. ఈ ఘటనల్లో 9 కేసుల్లో 22 మందిని అరెస్టు చేశాం.

ఈనెల 14న కాంబోడియాకు నలుగురు యువతీయువకులను డేటా ఎంట్రీ జాబ్ పేరుతో పంపించడానికి ప్రయత్నించిన గాజువాకకి చెందిన ఏజెంట్ సురేశ్, ఆదిలక్ష్మి అలియాస్ అనుని విశాఖపట్నం ఎయిర్‌పోర్టు వద్ద అరెస్ట్ చేశాం. సురేశ్ ఇదివరకే కాంబోడియాకు వెళ్లి అక్కడ చైనా స్కామ్ కంపెనీలో పనిచేశాడు. అక్కడ విజయ్‌కుమార్ అలియాస్ సన్నీతో పరిచయం పెంచుకొని ఇటీవల భారత్‌కు వచ్చి.. కాంబోడియాలోని సైబర్‌స్కామ్ కంపెనీకి ఏజెంట్‌గా మారాడు. ఇప్పటి వరకు 12 మందిని పంపించినట్లు విచారణలో తేలింది. వారి నుంచి రెండు సెల్‌ఫోన్లు, రూ.50వేలు, 2వేల యూఎస్ డాలర్లు, 20 సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నాం. కాంబోడియా, మయన్మార్‌కు వెళ్లి చిక్కుకున్న 85 మందిని విశాఖకు రప్పించాం. మిగతా బాధితులను కూడా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటి వరకు ఉత్తరాంధ్ర నుంచి విజిటింగ్ వీసాలపై కాంబోడియా, మయన్మార్ వెళ్లిన వారు దాదాపు 500 మంది ఉన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా రిక్రూట్మెంట్ ఏజెంట్లు/కన్సల్టెన్సీల పేరుతో ప్రజలను మోసగిస్తే ఇమ్మిగ్రేషన్ యాక్ట్-1983 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. అనధికారిక ఏజెంట్లను నమ్మి ప్రజలు మోసపోవద్దు. యువత, వారి తల్లిదండ్రులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. రిజిస్టర్డ్ ఏజెంట్లనే సంప్రదించాలి. విదేశీ ఉద్యోగాల పేరుతో ఎవరైనా అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసినా, అనుమానం వచ్చినా విశాఖ సీపీ ప్రత్యేక నంబర్ 7995095799కు లేదా 1930కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి"అని సీపీ తెలిపారు.

# పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు చేస్తాం

మొదటి పేజీ తరువాయి



కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదు" అని శ్రీధర్‌బాబు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటుందన్నారు. "ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటున్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను

# కమీషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడం లేదు ప్రభుత్వం

- 8వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.17) జనసముద్రం న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లిస్తే కమీషన్లు రావని,అదే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే 20% నుంచి 30 %శాతం కమీషన్లు వస్తాయని,అందుకే 30 లక్షల నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించడం లేదని సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆరోపించారు.వారు మాట్లాడుతూ రీయంబర్స్మెంట్ స్కీమ్ను ఎత్తేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని,ఆర్ కృష్ణయ్య



అమర నిరాహార దీక్ష చేసి పేద వర్గాల కోసం అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని పెట్టించాడు.యధావిధిగా ఈ పథకాన్ని కొనసాగించాలి.చాలాకాలంగా పెండింగ్లో ఉన్న రూ.8వేల కోట్ల ఫీజు రీయెంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా మరోవైపు ఫీజుల స్కీములను ఎత్తేయడానికి ట్రస్ట్ బ్యాంకును ఏర్పాటు చేసి,దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామన్న కొత్త నాటకంకు తెర లేపారని ఆరోపించారు.ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితు ల్లోనూ అంగీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.బకాయిలు చెల్లించక బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఈబీసీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని,ఉన్నత చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుసున్నా కనీసం రూ.20 రూపాయలు కూడా విద్యార్థులకు చెల్లించలేదన్నారు.పక్క రాష్ట్రమైన ఏపీలో ఇప్పటికే రెండు దఫాలుగా రూ.1,500 కోట్లు విడుదల చేశారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కాలేజీ హాస్టళ్లలో సీట్లు లభించక విద్యార్థులు రైల్వేస్టేషన్,బస్టాండ్లలో స్నానాలు చేస్తూ రాత్రివేళ అక్కడే పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కొత్తగా రాష్ట్రంలో 100 బీసీ కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని,ప్రస్తుతం ఉన్న హాసళ్లలో 20 శాతం సీట్లు పెంచాలని కోరారు.ఈ సమావేశంలో సామాజికవేత ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య,బైరి దీపక్ గౌడ్,శివ,ఆకుల భువనేశ్వర్,గూడూరు నిఖిల్,మట్ట జస్వంత్, వెంకట్, సాయినాథ్, కౌశిక్, మల్లేష్, గణేష్, కళ్యాణ్, కార్తీక్, శ్రవణ్, శేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

- రికార్డులను పరిశీలించి దిశా నిర్దేశం చేసిన సిపి అనురాధ

**జన సముద్రం న్యూస్, కోహెడ జూలై 16: (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ పోలీస్ స్టేషన్ ను బుధవారం పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి దిశానిర్దేశం చేశారు. రిసెప్షన్ లో దరఖాస్తులు నమోదు, డిస్పోజల్ తదితర రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు



సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.(విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థనుమెరుగుపరుచుకోవాలని సూచించారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసిపి సదానందం, హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, కోహెడ ఎస్ఐ అభిలాష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్, కోహెడ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్కు భారీ షాక్ మానకొండూర్లో దూసుకెళ్తున్న కాంగ్రెస్!

- పార్టీ వీడిన మాజీ సర్పంచులు
- కాంగ్రెస్ కండువాలు కప్పిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**జనసముద్రం న్యూస్ జూలై 17 మానకొండూరు**

మానకొండూర్ నియోజకవర్గ రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రజల్లో విశ్వాసం కోల్పోతున్న బీఆర్ఎస్ కు, ఒక్కరోజుకి ఒక్క షాక్ తగులుతున్న పరిస్థితి నెలకొంది. తాజాగా ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు, ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీకి గుడ్బై చెబుతూ కాంగ్రెస్ పార్టీ



తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నూతనంగా పార్టీలో చేరిన నేతలకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలు, ప్రగతిశీల పాలన ప్రజల్ని ఆకట్టుకుంటున్నాయి. పార్టీ బలోపేతానికి ఎవరు కష్టపడి పనిచేస్తారో వారికి తగిన గౌరవం లభిస్తుంది. పార్టీ అంతర్గత వ్యవహారాలను నేరుగా నా దృష్టికి తీసుకురావాలి, బహిరంగ వేదికలపై మాట్లాడవద్దు అని స్పష్టం చేశారు.ఈ చేరికలతో మానకొండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఎదుగుతున్నది. ప్రజల్లో చెరిపి పోతున్న నమ్మకంతో బీఆర్ఎస్ మాత్రం రోజురోజుకూ క్షీణించిపోయే దశకు చేరింది. నాయకత్వ లోపం, వర్గపోరు కారణంగా పార్టీకి గట్టి దెబ్బలు తగులుతున్నాయి.

# మానుకోట ను మ్రానుకోట మార్చుదాం..

- ఎమ్మెల్యే డా.మురళీనాయక్..
- పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది.
- ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 17**

మహబూబాబాద్ నియోజకవర్గంను మరో కోటగా తీర్చిదిద్దేందుకు ప్రజలు,అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కోరారు. ప్రభుత్వ లక్ష్యం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయం తో కృషి చేయాలన్నారు. ఈదులపూసపల్లి చెరువును ఈకో టూరిజం తో అభివృద్ధి చేస్తూ,వాకింగ్ ట్రాక్ ,రోప్ వే లను ఏర్పాటు చేస్తూ, లేక్ వ్యూ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలం జామండ్లపల్లిలో వన మహోత్సవం 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన





ఎమ్మెల్యే డా మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రకృతిని పరిరక్షణ కోసం రేవంత్ సర్కార్ వనమహోత్సవం కార్యక్రమంకు శ్రీకారం చుట్టిందన్నారు.జిల్లా లో వివిధ శాఖల ఆధ్వర్యంలో సుమారు 50 లక్షల మొక్కలు నాటేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. వనమహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని,ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని తెలిపారు, ఇండ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,సహజ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు, ప్రతి ఒక్కరూ విధిగా ఇండ్లలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు నందన వనం అర్బన్ పార్క్, జమాండ్లపల్లి గ్రామంలో వాచ్ టవర్ ను ప్రారంభించారు. సుమారు 2 కోట్ల ,20 లక్షల తో ఈ అభివృద్ధి పనుల చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఐపీఎస్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్,విశాల్ బత్తుల ఐఎఫ్ఎస్సి జిల్లా అటవీ శాఖ అధికారి,శ్రీ లెనిన్ వత్సల్ టొప్పో ఐఏఎస్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),శ్రీ అరిపిన్ని వెంకటేశ్వర్లు గారు ఎస్ ఎఫ్ ఎస్ అటవీ మండల అధికారి, శ్రీ వంగూరు చంద్రశేఖర్ రావు ఎస్ ఎఫ్ ఎస్ అటవీ మండల అధికారి,శ్రీమతి కె. జ్యోత్స్యా దేవి అటవీ క్షేత్రాధికారి, శ్రీ పి. సురేష్ ఉప-అటవీ క్షేత్రాధికారి,శ్రీ వి. చంద్రయ్య వన రక్షకుడు జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం

**జనసముద్రం న్యూస్ జులై 17 హుజురాబాద్**




వానాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు వర్షాలు కురవకపోవడంతో రైతులు వర్షాలు కుర వాలని హుజురాబాద్ మండలం లోని తదితర గ్రామాల్లోని రైతులు గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి గంగా జలాలతో జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఆవరణ దేవున్ని వేడుకుంటూ సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన మహిళలు గ్రామంలో గల ఎల్లమ్మ తల్లి మరియు ఇతర గ్రామ దేవతలకు జలాభిషేకాలను నిర్వహించారు. గత రెండు నెలల వానకాలంలో వర్షాలు పడనందున రైతులు ఇంకా నాట్లు వేయకుండా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో బుధవారం రోజు కాట్రపల్లి గ్రామంలో గ్రామదేవతలకు భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి పోచమ్మ ,దుర్గమ్మ శివాలయం రామాలయంలో లలో జలాభిషేకం చేయడం జరిగింది. ఇప్పటికైనా సకాలంలో వర్షాలు కురవాలని గ్రామదేవతలను ప్రార్థించడం జరిగింది..

# మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

- శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 17**



మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో ఇటీవల కాలంలో మృతిచెందిన కుటుంబాలను ఈరోజు వారి వారి ఇంటికి వెళ్లి బాధితుల కుటుంబసభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పాడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహబూబాబాద్ పట్టణంలోని రామాస్ హై స్కూల్ కు మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 17**



మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగాకలిసి, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల మెరుగైన పనితీరు, ఈ ఏడాది పదవ తరగతిలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన జిల్లా విద్యాధికారినీ, ఆయన పనితీరును తెలంగాణ ముస్లిం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీఅహ్మద్ ఖాన్, సామాజిక కార్యకర్త, సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలుచేసేనిర్మల్ జిల్లాకుచెందిన సయ్యద్ కలీంఅభినందించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఇంకా కొన్ని మిగిలి ఉన్న సమస్యలను, అలాగే మహబూబాబాద్ పట్టణంలోని 'ఉర్దూ మీడియం" హై స్కూల్ అయినా "రామాస్ హైస్కూల్లో" మౌలిక వసతులు సరిగ్గా లేవని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విద్యాధికారిని కోరారు. దీనిపై స్పందించిన విద్యాధికారి, సమస్యలను పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# తుర్కపల్లి మండల కుమ్మరి సంఘం కన్వీనర్ గా దేవరుప్పల ఐలయ్య

- \- యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**



తుర్కపల్లి మండల కమిటీని దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగినది. యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల అడహక్ కమిటీ కన్వీనర్ గా దేవరప్పల ఐలయ్య మరియు కో కన్వీనర్ గా నాగాయపల్లి శివరాములు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు తుర్కపల్లి మండల సభ్యులుగా జూవిలీకపల్లి ఆంజనేయులు, దేవరుప్పల మల్లేష్, ఇంద్రపాల సత్యనారాయణ అల్లాదుర్గం కరుణాకర్, రేణిగుంట భాస్కర్, ఆలేటి శ్రీశైలం, బేతాళ బిక్షపతి, జాగిలాపురం సత్యనారాయణ, కొలనుపాక కొండల్ దుబ్బాక పాండు, దుబ్బాక భాస్కర్, ఇంద్రపాల బాలకృష్ణ, అల్లాదుర్గం సత్యనారాయణ, కొలిచిలిమి రాజు, ఇంద్రపాల ఆనంద్, జీవిలీకపల్లి మహేష్, చిగుళ్ల బాలకృష్ణ, జీవిలీకపల్లి రాజు, నాగాయపల్లి వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. హక్కులు పొందాలంటే ఐక్యత కీలకం. కుమ్మరి కులాభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేయాలని గ్రామ గ్రామాల ఉన్న కుమ్మరులను ముందుకు తీసుకురావాలని, వారి యొక్క అభివృద్ధికి కృషి చేయాలని మన హక్కుల సాధనకు కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తోపాటు కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ మరియు జిల్లా సభ్యులు శనగరపు కృష్ణ మరియు తుర్కపల్లి కుమ్మరి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘట్కేసర్ మండల ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షునిగా బొక్క శేఖర్ రెడ్డి

- ప్రధాన కార్యదర్శిగా తాల్క రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.17) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు సీనియర్ ఫోటో గ్రాఫర్స్ గ్యాన్ కుమార్ వెంకటేష్ ముదిరాజ్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొక్క శేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా తాల్క రాములు,వైస్ ప్రెసిడెంట్ గా ప్రవీణ్,ఆర్గనైజర్లుగా రాజు,ప్రవీణ్,మెంబర్స్ గా శ్రీకాంత్,తహర్ పాషా,కుందం సాయి,ముఖ్య సలహాదారులుగా సీనియర్ ఫోటోగ్రాఫర్ చిత్తం రావు,సార అంజి ఎన్నికైనారు.సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ లకు ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని మా దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే వాటిని పరిష్కరించడానికి నా సాయ శక్తుల కృషి చేస్తామని అందరి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు వెళదామని చిన్న పెద్ద తేడా లేకుండా కలుపుకొని యూనియన్ అభివృద్ధికి పాటుపడతానని సంఘాన్ని బలోపితం చేయడానికి నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గం అందరం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మడిపడి నరేష్,వెంకటేష్,మాజీ ప్రధాన కార్యదర్శి ఏవి రెడ్డి,మడిపడిగే ఆంజనేయులు,వినోద్,ఏళ్ల బాలరాజు,ఎర్రోళ్ల మురళి,గుమ్మడి శివకుమార్,ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు,డ్రోన్ ఆపరేటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన చండీ కుబేర పాశుపత యాగం

జన సముద్రం న్యూస్, కోహెడ, జూలై 16:( కోహెడ ప్రసాద రావు)

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా సంకల్పంతో దూపదీప నైవేద్య అర్చక సంఘం సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు కొనసాగిన పంచకుండాత్మక చండీ కుబేర పాశుపత యాగం బుధవారం ముగిసింది. రాష్ట్ర సంఘం అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని తుల్జా భవాని ధర్మశాలలో ఈ యాగం సోమవారం ప్రారంభమైంది. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ల సహకారముతో యాగం కొనసాగిందని ధూప దీప నైవేద్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని తద్వారా రాష్ట్రంలోని ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని, రాష్ట్రం ఆర్థిక పరిపుష్టిని సాధించాలని కాంక్షిస్తూ, చండీ



అమ్మవారిని ప్రార్థిస్తూ,పంచకుండాత్మక చండీ కుబేర పాశుపత యాగం లో వేద పండితులైన రిత్వికులతో సంప్రదాయ శాస్త్రోక్తంగా యాగం వైభవంగా నిర్వహించినట్లు వివరించారు. మంగళవారం రోజున రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరుకాగా అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అర్చకులు నిర్వహిస్తున్న యాగ సంకల్పము పట్ల ఆమె అభినందించారు. బుధవారం పూర్ణాహుతితో పంచ కుండాత్మక చండీ కుబేర పాశుపతయాగం ముగిసింది. 33 జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ధూప దీప నైవేద్య అర్చకులు తరలి రావడం పట్ల వాసుదేవ శర్మ కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి, అన్నావజ్జల ప్రసాద శర్మ, కార్యనిర్వాహక అధ్యక్షులు పిండిప్రోలు



నాగదక్షిణమూర్తి, అన్నం పట్ల ఫణి కుమార్ శర్మ, కన్వీనర్లు శరీరంగం గోపి కృష్ణమాచార్యులు, హరి కీర్తి అమరేశ్వర శర్మ, శ్రీమతి కొండూరు విజయలక్ష్మి, కోశాధికారి నందనం హరికిషన్, అధికార ప్రతినిధులు మరిగంటి భార్గవాచార్యులు, జీవీ లక్ష్మీకాంతాచార్యులు, సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీరంగం రామాచార్యులు, కోశాధికారి శ్రీరంగం నరసింహమూర్తి, వివిధ జిల్లాల నుండి హాజరైన అర్చకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

జన సముద్రం న్యూస్ జూలై 17
నల్గొండ జిల్లా.దేవరకొండ

మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి మరో 10 మందికి ఉపాధి కల్పించాలి. మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ.. కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఆత్మస్థైర్యానికి అందమైన ఆరంభం ఇది మా ప్రజా ప్రభుత్వ సంకల్పం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారు దేవరకొండ.పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికిన ప్రజలందరికీ నా ధన్యవాదాలు మహిళల సాధికారత, పేదలకు న్యాయం కోసం మన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇంటి నిర్మాణం వేగంగా పూర్తయేలా ప్రతి వారం బిల్లుల చెల్లింపుతో



నిధుల మంజూరు చేస్తున్నాము.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మహిళల కోసం ప్రత్యేకంగా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారు అని అన్నారు.ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఆడబిడ్డల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా మహిళా సమాఖ్య సంఘాలకు ఆర్థిక సహాయం.వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను మహిళలకు పంపిణీ చేశారు. వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరోసారి ప్రవేశపెట్టిందని, మహిళల చేతిలో డబ్బులు ఉండాలని మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని అన్నారు.



దేవరకొండలో లోన్ భీమా కింద 37మంది సంఘ సభ్యులకు 34.72 లక్షల రూపాయలు, ప్రమాద భీమా క్రింద 03మంది 30 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో 4237 మహిళా సంఘాలకు 03 కోట్ల 89 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల క్రింద పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 3577మందికి గాను 56 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా సంఘాల. నాయకురాలు, మహిళా సంఘాల అధికారులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ నేడు...

- మోదీ కానుకగాటెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందజేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..

జనసముద్రం న్యూస్ జూలై 17
హుజురాబాద్

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ నెల 17న గురు వారం హుజురాబాద్ నియోజకవర్గ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. హుజురాబాద్ లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కోసం హై స్కూల్ గ్రౌండ్ లో జరుగుతున్న ఏర్పాట్ల పనులను బుధవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ గురువారం రోజున ఉదయం 10 గంటలకు హుజురాబాద్ పట్టణంలోని హై స్కూల్ గ్రౌండ్లో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ పాఠశాల పదోతరగతి విద్యార్థినీ విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రధానమంత్రి “నరేంద్రమోదీ కానుక” పేరుతో చేస్తున్న ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తో పాటుగా పలువురు అధికారులు, నాయకులు హాజరుకానున్నారనీ తెలిపారు. బండి సంజయ్ కుమార్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 25 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందించనున్నారన్నారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని జిల్లా కేంద్రాలు , అన్ని మండల కేంద్రాల్లోనూ, గ్రామ పంచాయతీల వారిగా సైకిళ్లను పంపిణీ జరుగుతుందని , కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 25 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేసేందుకు ప్రణాళికను రూపొందించారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ నరసింహరాజు, హుజురాబాద్ మండల అధ్యక్షుడు రాముల కుమార్ ,హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ,జమ్మికుంట రూరల్ పట్టణ అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ ఆకుల రాజేందర్, హుజురాబాద్ పట్టణ మాజీ ఫ్లోర్ లీడర్ వెంకటరెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 17

జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నేడు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు... ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని



ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,



పట్టణ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ జగదీశ్వర్ కి “మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు 2025”

- మహబూబాబాద్ టీజీవో శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 17



మహబూబాబాద్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్ నందు సివిల్ సర్జన్ ఆర్ యం. ఓ గా సేవలందిస్తున్న డాక్టర్ జగదీశ్వర్ , వైద్య సేవలలో నిస్వార్థంగా చేసిన విశేష సేవలకు గుర్తింపుగా మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు 202 కు ఎంపిక అయిన సందర్భంగా ఈ అవార్డు డాక్టర్స్ డే సందర్భంగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ వారు రాజ్ భవన్, హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ చేతుల మీదుగా జిష్ణు దేవ్ ప్రదానం వర్మ చేతుల మీదుగా ప్రదానం చేయబడింది. ఈ అవార్డు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని, మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ జగదీశ్వర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, కార్యదర్శి కొప్పు ప్రసాద్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ వేల్పుల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ్లా నాయిక్, జిల్లా ట్రెజరీ అధికారి సత్యనారాయణ, పబ్లిసిటీ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్, సభ్యులు వాల్యా, రవీంద్ర కుమార్, జర్నలిస్టులు, మట్టూరి నాగేశ్వరరావు, జెల్లి శ్రావణ్ కుమార్, రాధాకృష్ణ అజయ్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు అలాగే టీజీవో నాయకులు రామకృష్ణ, శ్రీనివాసు, షబ్బీర్ పాషా, రూపేష్ పాల్గొని అభినందనలు తెలిపారు. వక్తలు మాట్లాడుతూ డాక్టర్ జగదీశ్వర్ నిస్వార్థ వైద్యసేవలు రాష్ట్రస్థాయిలో మహబూబాబాద్ జిల్లా పేరును దిగ్విజీకృతం చేసిందని ఈ అవార్డు జిల్లాకు గర్వకారణమని” పేర్కొన్నారు. ముహమ్మద్ రఫీ జిల్లా అధ్యక్షులు

# అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో “ఇంగ్లీష్ క్లబ్”

- చల్లూరు జడ్పీహెచ్ఎస్ ఆదర్శనీయం
- బుధవారం బోధన”లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్ జూలై 17 వీణవంక



విభిన్న రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శనీయమని, ఆంగ్లంలో పట్టు సాధించేందుకు ఇక్కడ ప్రారంభించిన ఇంగ్లీష్ క్లబ్ ను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. వీణవంక మండలం చల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో “బుధవారం బోధన” కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అనంతరం “ బుధవారం బోధన” కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దేందుకు చల్లూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం తీసుకున్న చర్యలను అభినందించారు. ఇక్కడి విద్యార్థి ప్రపంచ వేదిక టెడ్ హెడ్ కార్యక్రమానికి ఎంపికవడం పట్ల అభినందించారు. వినూత్న రీతిలో జడ్పీహెచ్ఎస్ చల్లూరు పేరుతో వార్త ఛానల్ ప్రారంభించడాన్ని అభినందించారు. ఇలాంటి వినూత్న ఆలోచనలను ప్రతి పాఠశాలకు చేరవేయాలని, అన్ని పాఠశాలల్లోనూ ఇలాంటి విధానాలు అమలు చేయాలని అన్నారు. బుధవారం బోధన కార్యక్రమం అన్ని పాఠశాలల్లోనూ అమలు చేస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠాలను ఉపాధ్యాయుల సమక్షంలో మరింతగా నేర్చుకోవచ్చని తెలిపారు. చల్లూరు పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిని ఆంగ్ల విద్యలో పట్టు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీష్ క్లబ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చల్లూరు విద్యార్థులు రూపొందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, ఈ ఎగ్జిబిషన్ ను తల్లిదండ్రులకు కూడా చూపించాలని అన్నారు. విద్యాశాఖ వివిధ కార్యక్రమాలపై విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ని ఏర్పాటు చేశామని, ఈ ఛానల్ లో ప్రభుత్వ పాఠశాల కార్యక్రమాలు వీక్షించవచ్చని తెలిపారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ వాటిపై రివ్యూ రాయించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి ,తహసిల్దార్ రజిత, ఎంపీడీవో శ్రీధర్, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంపత్ ,కుమార్ చారి పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన వీణవంక మండలం చల్లూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారు ఐలవేణి స్వరూప కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని నిర్మాణం దశను బట్టి వెంట వెంటనే ప్రభుత్వం నుండి సొమ్ము చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రజిత, ఎంపీడీవో శ్రీధర్ ఉన్నారు.

# మెట్ పల్లి తహసీల్దార్ ను కలిసిన రెవిన్యూ అసోసియేషన్ సభ్యులు

జగిత్యాల జులై జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్



మెట్ పల్లి తహసీల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎన్.నీతా మర్యాద పూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెల్పిన జగిత్యాల జిల్లా రెవిన్యూ అసోసియేషన్ సభ్యులు ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షులు గాలిపెల్లి ఆనంద్ కుమార్,ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, అసోషియేట్ అధ్యక్షులు కట్ట విష్ణు,ఉపాధ్యక్షులు సురేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజేందర్ రావు,క్యాషియర్ నరేందర్, ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేంద్రప్రసాద్,సీనియర్ సహాయకులు లక్ష్మీ ప్రసన్న, గీర్దావర్ కట్ట ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాదళ్ నాయకులకు సముచితమైన స్థానం మాకు కల్పించాలని మంత్రికి వినతి..

- కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్వాగతం పలికిన సేవాదళ్ నాయకులు...

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా




యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ కార్యాలయం నందు డిసిసి అధ్యక్షులు ఆడపుసంజీవరెడ్డ వారికి యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ మరియు స్టేట్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో సంజీవరెడ్డికి పుష్పగుచ్చం అందజేసి సముచితమైన స్థానం మాకు కల్పించాలని క్రియాశీలంగా పార్టీ కార్యక్రమాలలో పనిచేస్తున్నందుకు 25 సంవత్సరాల నుంచి సుదీర్ఘ కాలం పార్టీకి వెన్నంటు ఉండి పనిచేస్తున్నందుకు రాబోయే రోజుల్లో యాదగిరిగుట్ట ట్రస్ట్ నందు అయిన నామినేట్ పోస్టుల యందు సముచిత స్థానం కల్పించాలని రాబోయే స్థానిక ఎన్నికలలో సముచిత గౌరవాన్ని కల్పించాలని డిసిసి అధ్యక్షులకు సంజీవరెడ్డికి విన్నవించడం జరిగింది. సానుకూలంగా స్పందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వేశాల ఉమాకాంత్ మండల్ బ్లాక్ అధ్యక్షుడు బత్తిన్ జితేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన. మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి

● లక్కిరెడ్డిపల్లి లో ఘన స్వాగతం ప పలికిన తెలుగు తమ్ముళ్లు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 17





ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన రాష్ట్రానికి చేకూరుతుందని రాష్ట్ర రవాణా,యువజన %డ%క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గ తనయుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నిచ్చల్ నాగిరెడ్డి తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి మండలం గంగసపల్లి లో తెలుగు తమ్ముళ్ల తో ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన డోర్ టు డోర్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిచ్చల్ నాగిరెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 13,000 రూపాయలు,దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు చొప్పున రాష్ట్రంలో కోట్ల బడ్జెట్ కేటాయించిందని, అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులకు, నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తల సేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10,000 రూపాయలు, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కాబోతుందని,అన్నా క్యాంటీన్లో పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు.ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని ఈ సందర్భంగా నాగిరెడ్డి మరియు మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ తెలియజేశారు. నియోజకవర్గంలో ఏలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టి తీసుకువస్తే రాష్ట్ర రవాణా యువజన %డ%క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి కి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించు కృషి చేస్తామని తెలియజేశారు. ఇప్పటికే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని ప్రతిపల్లెకు తాగు నీటితో పాటు, రోడ్డు కనెక్టివిటీ పెంచామని అవసరమైన ప్రాథమిక అవసరాలు ఏదాది కాలంలోనే అందించడం జరిగిందని నిచ్చల్ నాగిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యనమల మదన్మోహన్ టిడిపి నాయకులు షేక్ ఆరిఫ్,రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, బిజెపి మండల అధ్యక్షుడు కొండారు వెంకటరమణరాజు, మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్ దండే శ్రీను, జనార్దన్ రెడ్డి, సుధీర్, దేవానంద రెడ్డి,సునీల్, కిరణ్, భాస్కర్ రెడ్డి,జె. కే రెడ్డి, మల్లి,డీలర్ అన్వర్, సయ్యద్ మాసూద్, సిద్దర వెంకటరామరెడ్డి, ముక్తార్ అహ్మద్, మహమ్మద్, రిజ్వాన్, నరేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు పకీరయ్య, వివేకానంద రెడ్డి, హరి కృష్ణ, కావాలి ఆంజనేయులు, బోనాల ధన, గన్నెన్ రాజు, ఆర్కే హేమంత్, శంకర్, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు తెలుగుదేశం దేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు

# పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు గా ఎన్నికైన బెల్లాల చెరువు బోయ చంద్ర

జనసముద్రం న్యూస్ గోరంట్ల జూలై,17



కూటమి ప్రభుత్వంలో భాగంగా పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి బెల్లలచెరువు బోయ చంద్ర ను గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, వెంకటాచలం, సింగిల్ విండో డైరెక్టర్ పూల గంగాధర్, భజంత్రీ శంకర, తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన టీడీపీ కార్యకర్త భౌతిక దేహానికి నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, జూలై 17



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం లోని పేటసన్నెగండ్ల గ్రామ పరిధి లోని సుద్దగుంతలకాలనీ ప్రాంతానికి చెందిన టీడీపీ కార్యకర్త కట్టా ఆదినారాయణ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అధికార టీడీపీ పార్టీ నాయకులు పంగులూరి అంజయ్య, గాడిపర్తి పూర్ణయ్య , తుపాకుల రత్తయ్య లు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి కుమారుడు శ్రీనుబాబు కి ధైర్యాన్ని నింపి పార్టీ తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

# భూస్వాముల నుండీ దళితుల స్మశానంను విడిపించిన డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు జగన్

జనసముద్రం అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం జూలై 16



అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం పెద్దివీడు గ్రామం కట్టక్రింద హరిజనవాడ కాపురస్తులు తాతల ముత్తాతల కాలంనుండి సర్వే నంబర్ 66 లొ 1.40 సెంట్లు పరంపోగు భూమి కలదు అట్టిభూమిలో కట్టక్రింద హరిజనవాడ కు చెందిన నలుగురు పెద్దివీటి వెంకటరామయ్య పెద్దివీటి వీరనాగయ్య పెద్దివీటి నరసింహులు కోనేటి రెడ్డయ్య పై నాలుగు కుటుంబాల వారు అనుభవం కలరు వారిపూర్వీకుల గోరీలు అక్కడే కలవు అట్టిభూమిని డబ్బు బలం రాజకీయ బలం కలిగిన లక్కిరెడ్డిపల్లి మండలానికి చెందిన భూస్వాములు వీరబల్లి మండలం పెద్దివీడు గ్రామ రాగిమానుదిన్నెపల్లి కు వెనక వైపున డీకేటీ భూములను కారుచౌకగా కొన్ని కొని వంకలు వాగులు స్మశానాలు ఆక్రమిస్తూ కంచ వేశారు విషయం తెలిసిన డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు జగన్ రెవిన్యూ సిబ్బంది సహకారం తో ఆక్రమించిన దళితుల అనుభవం లొ ఉండిన 1.40 సెంట్ల భూమి ని విడిచి పెట్టి కంచను వేసుకోవాలిసిందిగా రెవిన్యూ సిబ్బంది కబ్జా దారులకు సూచించడం జరిగింది ఉద్దేశ పూర్వకంగా దళితుల స్మశానం ను ఆక్రమించిన కబ్జాదారులపై చట్ట ప్రకారం శిక్షించాలసిందిగా కోరుకుంటున్నాను

# రాజుపాలెం మండలంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు సుడిగాలి పర్యటన

జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 17.



బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు రాజుపాలెం మండలంలోని గణపవరం, కుబాద్ పురం, రాజుపాలెం, చౌట పాపాయపాలెం, బ్రాహ్మణ పల్లె గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. గణపవరం గ్రామంలో పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ పలకలను నిర్మించుకున్న లబ్ధిదారును అభినందించారు. సూర్యఘర్ పథకం ద్వారా ఉచిత విద్యుత్ తో పాటూ ప్రభుత్వానికి విద్యుత్ అమ్మి ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. నియోజక వర్గంలో 10,000 మంది లబ్ధిదారుల ఇళ్లపై సూర్యఘర్ పథకం ద్వారా సౌర పలకలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కుబాద్ పురం మండల ప్రాధమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులలో అభ్యాస ప్రమాణాలను పరీక్షించారు. సమగ్రంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సన్నబియ్యంతో రుచికరమైన భోజనం అందించాలన్నారు. రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి కార్డుల కు మొబైల్ ఎంపిక ప్రభుత్వ ఆసుపత్రు లే అయ్యేలా సిబ్బంది చూడాలని సూచించారు.

# స్టేట్ విజిలెన్స్ మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన ఎరువుల మరియు పురుగు మందుల షాపుల్లో తనిఖీలు.

జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 17.





పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పలు విత్తన ఎరువుల దుకాణాలను స్టేట్ విజిలెన్స్ మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో వ్యవసాయ సహాయ సంచాలకులు స్యాయిల్ టెస్ట్ లాబరేటరీ , నెల్లూరు కె కనకయ్య, విజిలెన్స్ అండ్ ఎండోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ ఎస్ ఎస్ అప్పర్ల, మాచర్ల వ్యవసాయ సహాయ సంచాలకులు వి జగదీశ్వర్ రెడ్డి మాచర్ల మండల వ్యవసాయ అధికారి బి పాప కుమారి, క్రోసూరు మండల వ్యవసాయ అధికారి వి. వేణుగోపాల్ పాల్గొన్నారు. వ్యాపారులు అందరూ ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి సరైన అనుమతులు పొంది విత్తనాలు ఎరువులు మరియు పురుగు మందులను మాత్రమే అమ్మాలని రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెలియజేశారు. ఏ వ్యాపారి అయినా ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు చూసుకుంటామని తెలియజేశారు.

# గంగనపల్లిలో శాశ్వత త్రాగు నీటి సమస్య పరిష్కారం .

● నూతన బోరును ప్రారంభించిన మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్, జూలై 17.





లక్కిరెడ్డిపల్లి మండలం గంగనపల్లిలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు తనయుడు రాయచోటి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి మరియు లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జ్ యనమల మదన్ మోహన్ లు బుధవారం నాడు నూతన బోరును ప్రారంభించారు. గతంలో ఇక్కడ ప్రజలు త్రాగు నీటి సమస్యతో ఎంతో ఇబ్బంది పడే వారిని గ్రామ ప్రజలు లక్కిరెడ్డిపల్లి మండల ఇంచార్జ్ యనమల మదనమోహన్ తో తెలపగా వారు మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి గారు మరియు వారి సోదరుడు శ్రీ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి నూతన బోరును వారి సహకారంతో ఇక్కడ వేపించి, తక్షణమే మోటార్ బిగించి గంగనపల్లి ప్రజల నీటి సమస్య తీర్చడం జరిగిందని మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి తెలిపారు. యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక గ్రామాలలో ఇప్పటికే అనేక బోర్లు వేపించి, మోటార్లు బిగించి తాగునీటి సరఫరా చేస్తున్నామని ఇంకా ఏమైనా సమస్యలున్న తమ దృష్టికి తీసుకొస్తే మంత్రి మరియు సోదరులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి తో మాట్లాడి పరిష్కరించి మండలంలో ఎలాంటి సమస్య లేకుండా చేసేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో పాటు గంగనపల్లి ప్రజలు పాల్గొన్నారు

# జనసేన పార్టీ తరపున సింగిల్ విండో అధ్యక్షులు గా ఎన్నికైన బెల్లాల చెరువు చంద్ర కు ఘన సన్మానం

జన సముద్రం న్యూస్ గోరంట్ల జూలై 17,



శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు గా ఎన్నికైన బెల్లాల చెరువు చంద్ర ను బుధవారం 16, జనసేన పార్టీ నాయకులు పార్టీ ఆఫీస్ నందు కలసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా కార్యదర్శి సురేష్,జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు పి వెంకటేష్, మండల అధ్యక్షులు సంతోష్, మండల నాయకులు శ్రీనివాసులు గోవిందప్ప. రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పందలపాకలో బదిలీ పొందిన ఉపాధ్యాయులకు ఘన సత్కారం

జనసముద్రంన్యూస్:బిక్కవోలు జూలై:17



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విశేష సేవలు అందించి బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లిన ఏడుగురు ఉపాధ్యాయులకు పాఠశాల తరఫున అభినందన సత్కార సభను ఏర్పాటు చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కోనాల సత్తిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు పాఠశాల వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువరాజా రెడ్డి వ్యాఖ్యాతగా ఈ అభినందన సత్కార సభలో బదిలీ పొందిన ఎస్ వి వి ప్రసాద్ రావు, టీ జయ కృష్ణారెడ్డి, వి శ్రీనివాసుల రెడ్డి,సాంసన్ వెంకట్రావు,దాక్షాయని లను ఘనంగా విద్యార్థుల సమక్షంలో సత్కరించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విశేషమైనటువంటి సేవలను పందలపాక పాఠశాలకు ఉపాధ్యాయులకు అందించి బదిలీపై వెళ్లడం కొంత బాధగా ఉన్నప్పటికీ వృత్తిరీత్యా బదిలీ తప్పదు కాబట్టి వారి అనుకున్నటువంటి స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని కోరారు వక్తలు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలను కీర్తించారు అనంతరం పందలపాక ఉన్నత పాఠశాలకు బదిలీపై విచ్చేసిన ఉపాధ్యాయులను సాదరంగా స్వాగతం పలికారు కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పంపన వీర సత్యనారాయణ, ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర రెడ్డి, తల్లిదండ్రులకమిటీ సభ్యులు జక్కా వీరభద్రం, నాగరత్నం, ఉపాధ్యాయులు వెంకటరమణ, భద్రరావు, నాగబాబు, విజయలక్ష్మి, సూరిబాబు, శ్రీనివాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చింతలపూడి మండల వైఎస్ఆర్సిపి ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జూలై1 7



వైయస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో విభేదించి వైఎస్ఆర్సిపి అనే పార్టీ ఆవిర్భావం నుండి స్టీల్ ఈరోజు వరకు పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా వైఎస్సార్సీపీ జెండా పట్టుకుని ప్రభుత్వ ఉన్న లేకపోయినా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమాలు, నిరసన కార్యక్రమాలు, చేసి నియోజకవర్గంలోనే ఒక నిబద్ధత గల నాయకుడు అనిపించుకున్న సీలపు రెడ్డి రమేష్ రెడ్డి కి చింతలపూడి వైయస్సార్సీపి మండల ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించినందుకు ముందుగా జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# నకిలీ ఉద్యోగాలు, ఫేక్ అపాయింట్మెంట్ లెటర్ల తో ఆన్ లైన్ మోసాలు

- ఎటువంటి ఉద్యోగానికైనా డబ్బు అడిగితే అది మోసం
- నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు



రాయచోటి, జనసముద్రం న్యూస్ జులై 17:
ఇటీవల కాలంలో ఆన్లైన్ ద్వారా నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారని, అప్రమత్తంగా ఉండాలని, అన్నమయ్య జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ యువతకు సూచించారు. నకిలీ కంపెనీలు, ఫేక్ నోటిఫికేషన్లు, జాతీయ/అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల పేరిట మోసగాళ్ళు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎక్కువ మంది యువత అధిక ఆదాయం ఆశతో, విదేశీ అవకాశాల పేరుతో మోసానికి గురవుతున్నారు. మోసగాళ్లు యూపీఎస్సీ, ఎస్ఎస్సి, ఆర్ఆర్బి, ఏపీపీఎస్సీ వంటి సంస్థల పేరు తో, ఇతర ఆకర్షణీయమైన సంస్థల పేరుతో, ఫేక్ అపాయింట్మెంట్ లెటర్లు సృష్టిస్తున్నారు. ఒక్కసారి ఫీజు చెల్లిస్తే ఉద్యోగం ఖాయం అనే నకిలీ వెబ్సైట్లు/డొమెయిన్లు ఉపయోగించడం . ఐటీ ఇతర దేశాల్లో ఉద్యోగాలు ఉన్నాయని చెబుతారు. ప్రాసెసింగ్ ఫీజు, వీసా ఛార్జీలు పేరిట పెద్ద మొత్తంలో డబ్బు తీసుకుంటారు. ఇంటర్వ్యూ లేకుండా, నేరుగా ఆఫర్ లెటర్ పంపిస్తారు అప్రమత్తంగా ఉండండి. జాబ్ అప్లికేషన్ పేరిట వ్యక్తిగత డేటా తీసుకొని అక్రమంగా ఉపయోగించడం. బ్యాంక్ డీటెయిల్స్, ఓటిపిలు, ఆధార్ కార్డ్, ఫాన్ కార్డ్ సమాచారం తీసుకుంటారు జాగ్రత్త. ఎస్పీ నిరుద్యోగ యువతకు సూచనలు చేశారు ఉద్యోగ నోటిఫికేషన్లను మాత్రమే అధికారిక వెబ్సైట్లలో పరిశీలించండి ఇంటర్వ్యూ లేకుండా నేరుగా ఉద్యోగం ఇస్తామంటే అనుమానం ఉందేమో గ్రహించండి. ఎటువంటి ఉద్యోగానికైనా డబ్బు అడిగితే అది మోసం కావచ్చు. వ్యక్తిగత సమాచారం/బ్యాంక్ డీటెయిల్స్ ను ఎవరికీ పంపించవద్దు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కూడా ఇలాంటి మోసాల గురించి చైతన్యం చేసి అవగాహన పరచండి. సైబర్ హెల్ప్లైన్: 1930 అత్యవసర సమాచారం కోసం, మీ సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ సెల్ను సంప్రదించండి. అప్రమత్తతే రక్షణ అని, ఆఫర్ ఎంత ఆకర్షణీయంగా ఉన్నా, నిజమ్మైన ధృవీకరణ లేకుండా ఎటువంటి ఆర్థిక లావాదేవీ చేయకూడదని, కొత్త కొత్త రూపాలలో మోసగాళ్లు వస్తున్నారని నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు

# సౌరశక్తిలో మహిళల కీలక పాత్ర

- మోడల్ గ్రామానికి ఒక కోటి రూపాయలతో ప్రోత్సాహం
- కాలుష్య రహిత మోడెల్ గ్రామాల దిశగా అడుగులు
- రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్,స్టాంప్స్ శాఖా మంత్రి,జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్





హిందూపురం,జన సముద్రం న్యూస్,జూలై 17 : -
సౌరశక్తిలో మహిళలే కీలక పాత్ర పోషించాలని,కాలుష్య రహిత మోడెల్ గ్రామాల దిశగా అడుగులు వేయడానికి మహిళలు ముందడుగు వేయాలని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్,స్టాంప్స్ శాఖా మంత్రి,జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపు నిచ్చారు.బుధవారం లేపాక్షి రోడ్డు,శ్రీకంఠాపురం జేవీస్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ నందు "ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సబ్సిడీ పథకం" పై అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తో కలసి రాష్ట్ర రెవిన్యూ,రిజిస్ట్రేషన్స్,స్టాంప్స్ శాఖా మంత్రి,జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకంలో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు.ఒక కోటి ఇళ్ల మీద రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఏ గ్రామంలో అయితే వేగంగా అన్ని ఇళ్ళమీద రూఫ్ టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకుంటే ఆ గ్రామానికి ఒక కోటి రూపాయల ఫండ్ ను అందిస్తామన్నారు.దీంతో ఆ గ్రామాన్ని అన్ని విధాలా సమగ్రాభివృద్ధి చేసి ఒక మోడెల్ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు.ఈ రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుతో ఆ గ్రామం కాలుష్య రహిత గ్రామంగా తీర్చిదిద్దవచ్చునన్నారు.కావున ప్రతి ఒక్కరూ ఈ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవాలని,ఇందుకు ప్రభుత్వ సబ్సిడీ ఇస్తుందని, బ్యాంకులు రుణ సౌకర్యాన్ని అందిస్తాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బాగుపడితే ఆ కుటుంబంతో పాటు ఆ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెంపొందించడానికి ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందన్నారు.ఇప్పటికే అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేదలకు 5 రూపాలయాలకే భోజనం అందిస్తున్నామన్నారు.అర్హులైన వారందరికీ 4 వేల రూపాయల చొప్పున పెన్షన్ల ను అందిస్తున్నామని చెప్పారు. చెప్పిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని,వచ్చే ఆగస్థు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నారని చెప్పడానికి ఈ ప్రాంతంలో ఏర్పాటు అయిన పరిశ్రమలే నిదర్శనం అన్నారు.జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల మీద రూఫ్ టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడాలన్నారు.సోలార్ ఏర్పాటు వల్ల విద్యుత్తు బిల్లు తగ్గుతుందని తెలిపారు.3 కిలోవాట్ల సోలార్ ను ఏర్పాటు చేసుకుంటే రూ.2.10 లక్షలు అవుతుందని,ఇందులో పొదుపు సంఘాల్లో ఉన్న మీకు రూ.1.12 లక్షలు బ్యాంకు రుణాన్ని అందిస్తుందని, సబ్సిడీ రూ.70 వేలు వస్తుందన్నారు.లబ్దిదారుని వాటా కేవలం రూ.20వేలు మాత్రమే అన్నారు.మీ ఇంటి వాడుకకు పోగా మిగిలిన సౌర విద్యుత్తును ప్రభుత్వానికి అమ్ముకోవచ్చునన్నారు."రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి విద్యుత్తు బిల్లు తగ్గించుకోండి" అనే బ్రోచర్ ను వారు విడుదల చేశారు.ఇప్పటికే తమ ఇళ్ల మీద రూఫ్ టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకున్న వారికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్,పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కుమార్,మున్సిపల్ కమీషనర్ మల్లిఖార్జున,డిఆర్డీఏ పీడి నర్సయ్య,డీపీవో సమత, ఎస్పీడిసిఎల్ ఎస్ఈ సంపత్ కుమార్ తో పాటు అధికారులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తాం.

- జగన్ పాలనలో పూర్తిగా రాష్ట్ర అభివృద్ధి ఆగింది.
- వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి ఎన్నో పరిశ్రమలు వెళ్ళిపోయాయి..మళ్ళీ ఇప్పుడిప్పుడే పరిశ్రమలు ఏపీ వైపు దృష్టి సాధించాయి.
- ఏపీని స్వర్ణాంధ్ర వైపు సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారు
- కొత్త చెరువు మండలం బైరాపురం పంచాయతీలో ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి





కొత్త చెరువు,జన సముద్రం న్యూస్, జులై 17:-
పేద విద్యార్థుల చదువు మధ్యలో ఆగకూడదనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థి తల్లి ఖాతాలో రూ .15 వేలు జమ చేస్తున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం బైరాపురం పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమన్నారు.అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వాటి అమలు తీరును తెలుసుకునేందుకే స్థానిక ఎమ్మెల్యేలు ప్రజల వద్దకు రావడం జరిగిందని తెలిపారు.అర్హులై ఉండి ఇంకా సంక్షేమ పథకాలు రాని లబ్ధిదారులు ఉంటే వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదేవిధంగా అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఇవే కాకుండా స్థానికంగా ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, సిసి రోడ్లు,రైతులకు రెవిన్యూ సమస్యలు,ప్రజలకు సంబంధించిన ఇతర సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. జగన్ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో పూర్తిగా అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో పరిశ్రమలు ఈ రాష్ట్రం నుంచి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఇప్పుడిప్పుడే ఏపీలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు.ఈ ఐదేళ్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసి సుమారు 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే సత్య సాయి జిల్లాలో కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏర్పాటు కావడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రాంతానికి మరి కొన్ని పరిశ్రమలు ఏర్పాటుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సాధించారని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ మంత్రి టీజీ భరత్ దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు.వారు కూడా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బైరాపురం పంచాయతీలోని సాయి నగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రజలకు తెలియజేశారు.సాయి నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అన్య విధంగా చూడాలని ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేలు కోరారు. అదేవిధంగా నివాస ప్రాంతాలపై 33 కెవి విద్యుత్ లైను ఉండడంవల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిలో ప్రమాదం ఉందని వెంటనే వీటిని నివాసం లేని చోట ఏర్పాటు చేయాలని ప్రజలు ఎమ్మెల్యేని కోరారు.ప్రజలు అడిగిన ఈ సమస్యపై ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ తో సంబంధిత సమస్యను ఫోన్ ద్వారా వెల్లడించారు.ఆ కాలనీలో ఇళ్లపై వెళ్లిన 33 కెవి విద్యుత్ లైన్ ను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. కాలనీలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు.దశల వారీగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం బండ్లపల్లి కమ్మవారిపల్లి లో జరిగిన జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బైరాపురం సర్పంచ్ రవి,టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్,మండల టిడిపి కన్వీనర్ రామకృష్ణ, వలిపీ శ్రీనివాసులు,మాజీ ఎంపిటిసి సుధాకర్,సురేష్,బండ్లపల్లి మాజీ సర్పంచ్ కిష్టప్ప,టిడిపి నాయకులు చలపతి, కిష్టప్ప ,కొత్తచెరువు మాజీ సర్పంచ్ శివప్రసాద్, లోకనాథ నాయుడు, శంకరప్ప ఒబిరెడ్డి లక్ష్మీనారాయణ శంకరప్ప కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీ 4 పై అపోహలు తొలగించండి : జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి (నరసరావు పేట) జులై 17.
పీ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ భాగస్వామ్యం)- పేదరికం నిర్మూలన కార్యక్రమంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని నియోజక వర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల సిబ్బందిని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వాములైతే ఇతర ప్రభుత్వ పథకాలకు దూరం అవుతామేమో అని అటు బంగారు కుటుంబాలు, ఇటు మార్గదర్శకులలోనూ నెలకొన్న అభద్రతాభావం తొలగించాలన్నారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు పీ4, జనాభా నిర్వహణ కార్యక్రమాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పాల్గొన్నారు. పలు పారిశ్రామిక వేత్తలు, సంస్థలు ఇప్పటికే చేపడుతున్న పేదరిక నిర్మూలన కార్యక్రమాలను పీ4 కార్యక్రమాలుగా గుర్తిస్తామన్నారు. బంగారు కుటుంబాల జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. జనాభా నిర్వహణ కార్యక్రమం ద్వారా ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలని కనడం జాతికి ఎంత అవసరమో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా తల్లికి వందనం, స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అవకాశం, ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయడం వంటి నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుందన్నారు. రానున్న రోజుల్లో ఎక్కువ మంది పిల్లలున్న కుటుంబాలకు మరిన్ని ప్రోత్సాహాలు అందించనున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాస్, ఆర్డీవో రమణా కాంత్ రెడ్డి, జీఎస్డబ్ల్యుఎస్ జిల్లా నోడల్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డి ఐజీ లను జగన్ బెదిరిస్తే భయపడతారా?

- తీవ్రమైన ఆందోళనలో వైసిపి అధినేత జగన్
- రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై : 17:3,500 కోట్ల రూపాయల లిక్కర్ స్కాం లో తన ప్రధాన అనుచరుడు ఏ ఫోర్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి కి హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించడంతో బెంబేలెత్తి పోయిన వైఎస్ఆర్సిపి అధినేత జగన్ రెడ్డి మానసిక ఆందోళన తీవ్రస్థాయికి చేరుకున్నారని మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకట నర్సయ్య ఆరోపించారు బుధవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ పోలీస్ డిఐజీ లపై అడ్డదిడ్డమైన ఆరోపణలకు దిగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. లిక్కర్ స్కాంలో తన చుట్టూ ఉన్న ఐఏఎస్ లు అడ్డంగా బుక్కై జైల్లో పడి ఉంటే వారి గురించి పట్టించుకోని జగన్ రెడ్డి నేడు మిథున్ రెడ్డికి ముందస్తు బెయిలు హైకోర్టు నిరాకరించడంతో, సీఐలు అక్రమ వసూళ్లు చేసి డీఐజీలకు చెల్లిస్తున్నారని, ఆ వసూలు చేసిన సొమ్మును డీఐజీలు చంద్రబాబుకు లోకేష్ కు పంపుతున్నారని నిరాధారమైన ఆరోపణలు చేసి పోలీసు వ్యవస్థను కించపరుస్తున్నారు. తన హయాంలో జగన్ రెడ్డి ఇదేవిధంగా వసూలు చేయించారా అని రాజంపేట నియోజవర్గం తెలుగుదేశం పార్టీ పక్షాన ప్రశ్నిస్తున్నారు. వ్యవస్థలను కించపరచడం ద్వారా లబ్ధి పొంది తద్వారా వైకాపా శ్రేణులను టిడిపి శ్రేణుల పైకి ఉసిగొల్పాలని ఒక దీర్ఘకాలిక కుటిల వ్యూహం ప్రకారం జగన్ రెడ్డి పోలీసు వ్యవస్థ పై తప్పుడు ఆరోపణ లు చేస్తున్నారన్నారు. లిక్కర్ స్కాం లో జగన్ రెడ్డి ఎడమ భుజమైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్టయిన షాక్ నుండి బయటికి రాకముందే తన కుడి భుజమైన మిథున్ రెడ్డి అరెస్ట్ అయితే పరిస్థితి ఎలా ఉంటుందో అంచనా వేయలేని స్థితిలో జగన్ రెడ్డి పోలీసు వ్యవస్థ పై డిఐజి, సి ఐ ల పై తప్పుడు ఆరోపణలకు దిగడం వైకాపా దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు ఇటీవల విస్తృతంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో (అంతిమ లబ్ధిదారుడెవరు) అనే వార్తల సారాంశం తో , ఆత్మ రక్షణలో పడిన వైఎస్ఆర్సిపి పార్టీ తాము అధికారంలోకి వస్తే రప్ప రఫా, ఆడిస్తామంటూ బెదిరింపుల పర్వానికి దిగిందన్నారు. వైకాపా బెదిరింపులకు ఏమాత్రం జంకని టిడిపి వైఖరిని చూసి, ఇక లాభం లేదని పోలీసు వ్యవస్థపై అవినీతి ఆరోపణలకు దిగిందన్నారు. ఒకసారి తాను చేసిన ఈ తప్పుడు ఆరోపణలకు జగన్ రెడ్డి పార్టీ భారీ మూల్యమే చెల్లించుకోకు తప్పదని హెచ్చరించారు. ఇంతకంటే దారుణంగా తమ హయాంలో వాడుకొని వదిలేసిన వైసిపి నేడు కొత్తగా పోలీసు అధికారులు అవినీతికి పాల్పడుతున్నారంటూ బెదిరింపులకు దిగడాన్ని ప్రజాస్వామ్యవాదులు గ్రహిస్తున్నారన్నారు. తప్పక ఈ తప్పుడు ఆరోపణలను విద్యావంతులు ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం మాది: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.17.
గుడివాడ 6,7 వార్డుల్లో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ఆత్మీయ పలకరింపుల మధ్య వార్డు పర్యటనలో ఉత్సాహంగా పాల్గొంటున్న ఎమ్మెల్యే రాము... కూటమినేతలు కులమత వర్గాలు చూడకుండా ప్రజలందరికి మేలు చేసే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, అభివృద్ధితోపాటు అర్హులందరికీ సంక్షేమం అందిస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణంలోని 6,7 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని, ఆత్మీయ పలకరింపుల మధ్య ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఏడాది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఎమ్మెల్యే రాము ప్రజలకు కరపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ పరిధిలో ప్రచారం ఉత్సాహంగా సాగుతుందన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన, ఏవార్డుకి వెళ్లిన ప్రజలు నవ్వుతూ స్వాగతం పలుకుతున్నారని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నడంతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కల్లుగా పాలన సాగుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. రాబోవు నాలుగేళ్లలో గుడివాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వాటి అమలు దిశగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి జగన్మోహన్రావు, కంచర్ల సుధాకర్, పాలసీ ఉమా, ఇమాన్యుయల్, పునుకు మోహన మురళి, ఓలేటి రమేష్, ఆదినారాయణ, రఫీ...6వార్డు టిడిపి నాయకులు విష్ణుమూర్తిల ద్వారక, విశ్వనాథ నాగేశ్వరరావు, పిచ్చేటి రాజేశ్వరరావు, సంపంగి మహేష్, గుత్తి నారాయణ, ప్రసాద్, నీలవేణి ..7వ వార్డు టిడిపి నాయకులు తేనెల ఏడుకొండలు, వంగలేటి మంగరాజు, పనుకు మోహన మురళి, పోలేటి రమేష్, చిన్నారావు, పిడుగు శ్రీను, రామకృష్ణ, పెద్ది రమణ, సచివాలయ సిబ్బంది, పట్టణ పరిధిలోని పలువురు టిడిపి నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మధ్య వర్తత్వం దేశం కోసం పై అవగాహన ర్యాలీ నిర్వహించిన మండల న్యాయ సేవ కమిటీ మాచర్ల.

**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జులై 17.**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మాచర్ల కోర్టుఆవరణలోబుధవారంనాడు ( ది.16.07.2025 ) మండల న్యాయ సేవ కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో మధ్య వర్తిత్వంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేసుల పరిష్కారం కొరకు మధ్యవర్తుల ను సంప్రదించి వారి కేసులను త్వరగా పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. దీని ద్వారా కోర్టుల పై భారం తగ్గటమే కాకుండా కక్షిదారులకు సత్వర న్యాయానికి అవకాశం కలదు అని తెలిపారు. అనంతరం అవగాహన కోసం మాచర్ల కోర్టు ఆవరణ నుండి ర్యాలీని ప్రధాన సివిల్ జడ్జ్ శ్రీనివాస్ కళ్యాణ్ ప్రారంభించారు.






ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వై రమేష్ బాబు, జి శ్రీనివాసరావు,ప్రభుత్వ న్యాయవాది జి వెంకటేశ్వర్లు, న్యాయవాదులు జి సత్యనారాయణ రెడ్డి, గంగుల శ్రీనివాసరావు, పి అనిల్ విడుదల పుల్లారావు శేశి రెడ్డి, భాషా మాచర్ల పట్టణ ఇన్స్పెక్టర్ పోలీస్ సిబ్బంది కోర్టు సిబ్బంది మండల న్యాయ సేవ కమిటీ సభ్యులు గట్టు గోవిందరెడ్డి మరియు ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు ఈ ర్యాలీ నందు పాల్గొన్నారు.

## అశోక్ గజపతి రాజు కి శుభాకాంక్షలు తెలియజేసిన గంధం మల్లయ్య

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జూలై 17:**

కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నాయకులు అయిన అశోక్‌గజపతిరాజుగోవారాష్ట్ర గవర్నర్ గా నియమితులైన సందర్భంగా ఆయనకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంవెల్దుర్తిమండలం జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ అశోక్ గజపతి రాజు లాంటి సీనియర్ నాయకులు గోవా రాష్ట్ర గవర్నర్ గా నియమించబడటం చాలా సంతోషించదగ్గ విషయం అని, ఆయన ఇంకా





మరెన్నోఉన్నతపదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలను అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**జనసముద్రం న్యూస్ జూలై 17 నల్గొండ జిల్లా.దేవరకొండ**

దేవరకొండ మండలంలోని ముదిగొండ కమలాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను ఆర్డీఓ రమణా రెడ్డి కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.హాస్టల్ మరియుపాఠశాల పరిసరాలు, తరగతి గదులను.పరిశీలించారు.
విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు.తెలుసుకొని, విద్యార్థులకునాణ్యమైనభోజనంఅందించాలనిఆదేశించారు.పాఠశాల పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు.
ఈకార్యక్రమంలోఆర్డిఓ.రమణారెడ్డి,ఎంపిడిఓ డానియల్, సిఐ నరసింహులు,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించండి





**కదిరి, జనసముద్రం న్యూస్, జూలై 17:-**

సమాచార హక్కు చట్టం యొక్క ఆవశ్యకతను పకడ్బందీగా ప్రజలలోనికి తీసుకెళ్లాల్సిన బాధ్యత నూతన కమిటీ అధ్యక్షులైన శ్యాం కుమార్ పై ఉందని ఇందుకు కమిటీ సభ్యులు కూడా ఆయనతో కలిసి సహకారం అందించాలని సమాచార హక్కు చట్ట రాష్ట్ర కన్వీనర్ అబీబుర్రహ్మాన్ హబీబ్ రహిమాన్ అన్నారు. ఆయన బుధవారం కదిరి పట్టణములోని సీనియర్ జర్నలిస్ట అవార్డులకు గ్రహీత టిడి జయరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మాట్లాడారు.
ఈసందర్భంగాడివిజన్‌గౌరవాధ్యక్షులు జయరాంరెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు ఎంతో అవసరమని ఈ చట్టాన్ని అంశాలను కమిటీ సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించి ముఖ్యంగా మండల గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి తెలియజేయాలన్నారు.
ఈ కార్యక్రమానికి హాజరైన కమిటీ గౌరవాధ్యక్షులైన పల్లె రామలింగారెడ్డి మాట్లాడుతూ కదిరి డివిజన్లోని అన్నిమండలాలలో మండల కమిటీలను నియమించి వారి పరిధిలో ప్రతి కుటుంబానికి సమాచార హక్కు చట్టాన్ని అవగాహన కల్పించాలన్నారు. ప్రధాన కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వల్ల ప్రజలకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఎన్నో సమస్యలతో కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న తమ సమస్యల కోసం పరిష్కార మార్గం మనం చూపితే ప్రజల అర్శిస్తారన్నారు ముఖ్య కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ సమాజ హితం కోసం రాజ్యాంగంలో ఎన్నో చట్టాలు ఉన్నాయని కానీ వాటిపై ప్రజలకు సరిగా అవగాహన లేక లేక వాటిపై ప్రజలకు సరిగా అవగాహన లేక చట్టాలు మరుగున పడిపోయాయని వాటిని ఇప్పటికైనా నూతన కమిటీ ద్వారా ప్రజలలోనికి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులను చేయాలన్నారు.
ఈ సమావేశంలో అధ్యక్షులు శ్యామ్ కుమార్,బాబా ఫక్రుద్దీన్,ఈశ్వరరెడ్డి,పి వెంకటరమణ,పి.విజయ్ కుమార్,మెహబూబ్,వీర జయసాగర్,జయప్రకాష్, సాంబముని తదితరులు పాల్గొన్నారు.
త్వరలోనే రెవెన్యూ డివిజన స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ తరువాత మండల కమిటీలను నియమిస్తామని ఆ తరువాత విస్తృత ప్రచారం చేస్తామనిఅధ్యక్షులుశ్యామ్‌కుమార్‌తెలియజేశారు.
చివరిగాజయసాగర్ వందన సమర్పణ గావించారు.

## బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**జనసముద్రం న్యూస్ జూలై 17: కరీంనగర్ జిల్లా**

గంగాధర మండలం లక్ష్మిదేవిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ విజయలక్ష్మి భర్త రవి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పనులు చేయించగా వారికి సకాలంలో పూర్తి బిల్లులు రాకా ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా మోసంచేసిందన్నమనస్థాపం తో మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకోగ విషయం తెలుసుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాళ్ళ రవిని పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చు స్వయంగా తానే భరిస్తానని ప్రభుత్వం తో మాట్లాడి పెండింగ్



బిల్లులనుకూడా విడుదల చేయిస్తానని కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం .

## ఆర్టీసీ బస్సు సర్వీస్ ను జెండా ఊపి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జనసముద్రం న్యూస్ జూలై 17 నల్గొండ జిల్లా.దేవరకొండ**

దేవరకొండ.పట్టణంలోని ఆర్టీసీ డిపోలో వైజాగ్ కాలని గ్రామానికి నూతన బస్సు సర్వీస్ ప్రారంభోత్సవకార్యక్రమంలోముఖ్య అతిథిగా హాజరై, ఆర్టీసీ బస్సు సర్వీస్ ను జెండా ఊపి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైజాగ్ కాలని గ్రామస్తులు ఆర్టీసీ బస్సును సద్వినియోగం.
చేసుకోవాలిఅని తెలిపారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ప్రయాణికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు నడపాలని, ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని





వివరించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్లక్ష్యం చేశారని, ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్‌నాయకులు,మాజీజడ్పీటీసీలు,మాజీఎంపీపీలు, పట్టణ మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,వివిధ హొదాల్లో ఉన్న నాయకులు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్టీసీ కార్మికులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంచలన నిర్ణయం : ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సస్పెండ్

**జనసముద్రం న్యూస్ జూలై 17 నల్గొండ జిల్లా. ముదిగొండ**




ముదిగొండ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలకు ఫుడ్ పాయిజన్ అయిన సంగతి తెలిసింది విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల వంట చేసే నాలుగువ తరగతి ఉద్యోగులకు నాణ్యమైన భోజనం తయారు పట్ల సరైన సూచనలు ఇవ్వకపోవడం వల్ల ముదిగొండ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ ని సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు ఈ మేరకు కలెక్టర్ సస్పెన్షన్ ఉత్తర్వులను జారీ చేస్తూ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ విధులకు హాజరు కావడంలో నిర్లక్ష్యం వహించడం ఏ కాకుండా నాణ్యమైన భోజనం తయారు చేసే విషయంలో సరైన సూచనలు ఇవ్వకపోవడం పట్ల విద్యార్థులను అస్వస్థతకు గురైనట్లు ఆధారాలను బట్టి నివారణకు రావడం జరిగిందని తెలిపారు.

## టా ప్ర ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్

**జనసముద్రం న్యూస్ జూలై 17 హుజురాబాద్**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో సైదాపూర్ రోడ్డు లోని స్థానిక వెంకటేశ్వర మ్యారేజ్ బ్యూరో కార్యాలయంలో ఇటీవల పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు విజయగిరి చంద్ర సేన,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గోగుల శబ్ద ప్రకాష్ ను టా ప్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శనిగరం నరేందర్,చీకట్లసమ్మయ్యఘనంగాసన్మానించినారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న టా ప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, గౌరవాధ్యక్షుడు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ విద్యా,వైద్య రంగంలో ఉత్తమ సేవలను అందించిన ఇరువురినిఅభినందించినారు.
ఏప్రిల్ 2024 నుండి పదవీ విరమణ



పొందినఉద్యోగులు,ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ, కమ్యూ టేషన్ ఎలాంటి పెండింగ్ లేకుండా వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ పి ఎస్ సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలనిఈ సందర్భంగా వారు డిమాండ్ చేసినారు .అదే విధంగా పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేస్తూ,నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండిఅమలుచేయాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. పెన్షనర్స్, ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ స్కీమును తక్షణమే అమలుపరుస్తూ, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసి నారు.కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, జమ్మికుంట శాఖ అధ్యక్షుడు గరిగే చంద్రయ్య, హుజురాబాద్ శాఖ కోశాధికారి మండల వీరస్వామి, సంఘ బాధ్యులు గౌరీశెట్టి సాంబయ్య, తాళ్ల రామకృష్ణ,తాటిపాముల కనకయ్య, తౌటం శ్రీహరి,దొంత హరికిషన్, గుడిపాటి స్వామి రెడ్డి ముక్కెర మొగిలి, గాజర్ల బుచ్చిరాజం,గాజ గంగయ్య,పెద్దపేటరమేష్‌భారతప్రభాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## ఎక్స్ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి తరపున పాలసముద్రం సింగల్ విండోఅధ్యక్షులు గా ఎన్నికైన బెల్లాల చెరువు చంద్ర కి ఘన సన్మానం



**జనసముద్రం న్యూస్ గోరంట్ల జూలై, 17**

శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులుగాఎన్నికైనజిల్లాల చెరువు చంద్ర ను బుధవారం 16 దినమున గోరంట్ల పార్టీ ఆఫీస్ నందు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల ఎక్స్ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి తెలుగుదేశం నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు శాఖమూరు పార్కులో భూమి కేటాయించినందుకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నాయకులకు పాలాభిషేకం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 17**
**ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ప్రకారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టుకు అమరావతిలో శాఖమూరు పార్కులో 6.8 ఎకరాలు భూమిని కేటాయించి అందులో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం తో పాటు స్మృతి వనం ఏర్పాటు కు స్థలం ఇవ్వడం పట్ల ద్వారకాతిరుమల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవికి నివాళులు అర్పించి దీనికి కృషి చేసిన మంత్రి టీజీ భరత్ ,శాసనసభ్యులు శ్రీరామ్ రాజు గోపాల్ (తాతయ్య), ట్రస్ట్ చైర్మన్ మరియు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ,చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అభినందనలు





తెలిపి హర్షం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌గోపాలపురంశాసనసభ్యులుమద్దిపాటివెంకట రాజు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు రత్నాజీ మాట్లాడుతూ భవిష్యత్తులో ఒక పెద్ద పర్యాటక ప్రాంతంగా అమరజీవి స్మృతి వనం అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు
ఈ కార్యక్రమంలో రత్నాజీ, ఉమా,గంగాధర్ ,కిషోర్, మురళి , చైతన్య,ప్రసాద్, శివ, గంగా, సతీష్ ,మౌళి ,స్వామి తదితరులు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాలిక ను ఆశీర్వదించిన సువర్ణ రాజు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూలై 17 ద్వారకతిరుమల మండల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలంలో గుండుగోలు గుంట గ్రామానికి చెందిన కొత్తపల్లి వారి కుటుంబంలో జరిగిన ఫంక్షన్ కు హాజరైన గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సువర్ణ రాజు బాలికను ఆశీర్వదించారు ద్వారకాతిరుమల బంగారు తల్లి కళ్యాణ మండపంలో జరిగిన
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి బాలికను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు తరగల్ల శ్రీనివాస్ రావు, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు చిలుకూరి ఫణి, గుండుగోలు గుంట సొసైటీ చైర్మన్ శేఖర్, జి కొత్తపల్లి సొసైటీ డైరెక్టర్ మహంకాళి, తోటకూర నాగేశ్వరరావు, పవన్ కుమార్, బొబ్బ సత్తిబాబు, జుత్తిగ శ్రీనివాసరావు తదితరులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తహసిల్దార్ పరామర్శించిన జనసేన నాయకులు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 17**
**ద్వారక తిరుమల మండల ప్రతినిధి:**

ద్వారకాతిరుమల తహసిల్దార్ జి వి సుబ్బారావు తండ్రి అకాల మరణం చెందారు బుధవారం నాడు వారి స్వగ్రామం నందు గోపాలపురం నియోజవర్గం ఇంచార్జ్ సువర్ణ రాజు తదితరులు తహసిల్దార్ ను పరామర్శించారు కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# అన్నదాన, ప్రసాద విభాగాలను తనిఖీ చేసిన దేవాదాయ శాఖ నోడల్ అధికారి శ్రీమతి భ్రమరాంభ



**జనసముద్రంన్యూస్ ఏలూరు జిల్లా జూలై 17 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి**

ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయశాఖ నిర్దేశించిన 'ప్రామాణిక ఆపరేటింగ్ విధానం (ఎస్. ఓ .పి )అమలు, పనితీరుకు సంబందించిన పురోగతిని దేవాలయాలలో నిశితంగా పరిశీలించేటందుకు నియమితులైన నోడల్ అధికారి శ్రీమతి భ్రమరాంభ(జాయింట్ కమీషనరు(ఎస్టేట్స్),దేవాదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్) బుధవారం 'ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని, తదుపరి పారిశుధ్యం, క్యూ-లైన్ నిర్వహణ మరియు యాత్రికుల సౌకర్యాలను పరిశీలించారు.
దేవాలయములో భక్తులకు మెరుగైన సౌకర్యాలను అందించడం, భక్తులకు ఉత్తమ స్థాయి సేవలు అందించబడుతున్నాయా లేదా అని పరిశీలించారు.
ఈమే ఆలయ ప్రాంగణంలో పారిశుధ్యం, క్యూ లైన్ నిర్వహణ, దర్శన ఏర్పాట్లు, డార్మేటరీ, భక్తులు సంచరించే ప్రదేశాలలో ఉన్న సౌకర్యాల లభ్యత, తాగునీటి సరఫరాను మరియు మరుగుదొడ్ల శుభ్రతను ఆలయ అధికారులతో కలిసి తిరిగి నిశితంగా పరిశీలించారు.
తదుపరి ప్రసాదాల తయారీ విభాగము, అన్నప్రసాద భవనము, అన్నప్రసాద వితరణ, భక్తులకు నాణ్యత/రుచికరమైన అన్నప్రసాదం, లడ్డులు, పులిహోర, శర్కర పొంగలి మరియు ఉచిత ప్రసాద వితరణ పరిశీలించారు.
శ్రీ వకుళ మాత అన్నప్రసాద భవనములో భక్తులు కార్యనిర్వహణాధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి తో మరియు ఇతర అధికారులతో కలిసి అన్నప్రసాదము స్వీకరించి, భక్తుల అభిప్రాయములు అడిగి తెలుసుకొని, ఈ దేవస్థానము ఉన్న పారిశుధ్యం, క్యూ-లైన్ నిర్వహణ మరియు యాత్రికుల సౌకర్యాల కల్పన, ప్రసాదాల పై సంతృప్తి వ్యక్తపరిచారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్ మర్యాదపూర్వకంగా కలిసిన మండల జనసేన పార్టీ అధ్యక్షులు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూలై 17 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ఏలూరు కలెక్టరేట్లో స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి చిత్రపటాన్ని అందించిన ద్వారకా తిరుమల మండలజనసేనపార్టీఅధ్యక్షులుదాకారపు నరసింహమూర్తి ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శిగా తోలేటి రాంప్రసాద్



**గోకవరం.జనసముద్రం న్యూస్ జులై .17.**

వైస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శిగా గోకవరం సంజీవయ్యా నగర్ కి చెందిన సీనియర్ నాయకులు తోలేటి రాంప్రసాద్ ని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనియులు, ప్రియతమ నాయకులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు,మాజీ మంత్రి,మాజీపార్లమెంటుసభ్యులు,జగ్గంపేటనియోజకవర్గ సమన్వయకర్త తోట నరసింహం,వైస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధానకార్యదర్శి యువకులు తోట శ్రీరాంజీలు సిఫార్స్ తో నియమించినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి సేవ చేసినందుకు గాను అధిష్టానం, ఇంచార్జి వారు గుర్తించి రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శిగా బాధ్యత అప్పగించిన ప్రియతమ నాయకులు జగన్మోహన్ రెడ్డికి,తోటనరసింహంకి, రాంజీకి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం చేయడానికి కష్టపడి పని చేస్తానని, ప్రతి ఒక్కరిని కలుపుకుని వెళుతూముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఎమ్మెల్యేగా తోట నరసింహం గార్ల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానన్నారు. అనంతరం తోట నరసింహం గారు,తోట రాంజీ రాంప్రసాద్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం జాయింట్ సెక్రటరీ సుంకర వీరబాబు, వీరబాబు,గోకవరం మండల వైస్సార్ సీపీ కన్వీనర్ పాటి రాంబాబు,సీనియర్ నాయకులు నరాలశెట్టి నరసయ్య, అంబటి అబ్రహం, పాటి వివేక్, నందూరి బుజ్జి,ఇనకోటి దివానం,అరుణ్, పాల్గొన్నారు.

# నేడు గోకవరం సొసైటీ చైర్మన్ గా గాజింగం సత్తిబాబు ప్రమాణ స్వీకారం

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో జరగనున్న ప్రమాణ స్వీకారం
- భారీగా ర్యాలీ నిర్వహించి, తరలిరానున్న కూటమి నాయకులు, రైతులు, ప్రజలు



**గోకవరం జనసముద్రం న్యూస్ జూలై 17**

గోకవరంసొసైటీచైర్మన్గానేడు గాజింగం సత్యనారాయణ (సత్తిబాబు) ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జగ్గంపేట శాసనసభ్యులు ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో సత్తిబాబు ప్రమాణస్వీకారం జరగనున్నది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన సత్తిబాబు రాజకీయంలో ఎన్నో బాధ్యతలను భుజాన వేసుకొని ఎన్నికలను చాలా హుందాతనంగా నడిపించిన అనుభవం ఆయనకు ఒక ప్రత్యేకత.. సార్వత్రిక ఎన్నికలలో నాలుగు పర్యాయాలు జ్యోతుల నెహ్రూ వెనక ఎలక్షన్ నిర్వహించిన ఘనత ఈయనకు సొంతం. గతంలో మండల కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించారు. సత్తిబాబు గత ప్రభుత్వంలో సొసైటీ చైర్మన్ గా పదవి నిర్వహిస్తూ, జ్యోతుల నెహ్రూ సార్వత్రిక ఎన్నికల కోసం సొసైటీకి రాజీనామా చేసి నెహ్రూ వెంట నడవడం జరిగింది. అందుకుగాను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గోకవరం సొసైటీని మరల రెండవసారి సత్తిబాబు కు పట్టం కట్టారు. రాజకీయంగా వీరి తండ్రి గాజింగం వీరభద్రం 1995లో గోకవరం జడ్పిటిసిగా ప్రజలకు సేవలందించారు. వారసత్వంగాసత్తిబాబు రాజకీయాలలో కొనసాగుతూనిత్యంప్రజలకష్టనష్టాలుపాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. గతంలో సొసైటీ చైర్మన్ గా రైతులకు సేవలందించిన సత్తిబాబు మరల సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించడంపై మండల రైతాంగం తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన నాయకుడు సొసైటీ చైర్మన్ గా రెండవసారి ప్రమాణ స్వీకారం చేయనున్న తరుణంలో కూటమి నాయకులు, రైతులు ,ప్రజలు భారీగా ర్యాలీ సత్తిబాబు ఇంటికి తరలిరానున్నారు.

# ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., పీటీడీ ప్రభుత్వ ఉద్యోగులు ఏ.రామయ్య భారీ అన్నదానం

**ఉమ్మడి కడప జిల్లా జన సముద్రం,న్యూస్ జులై 17**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె పంచాయతీ అమృత వారి పల్లె తిరుపతి నుండి కడప రోడ్డులోని అమృతవారిపల్లె మొదటి స్పీడ్ బ్రేక్ ప్రక్కన సొంత భవనంలో నివాసముంటున్న ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ రాజంపేట శాఖ డిపో మెయింటినెన్స్ గ్యారేజ్ స్టోర్ విభాగం ప్రభుత్వ ఉద్యోగులు అమృతాల రామయ్య వారి మొదటి నెల పెన్షన్ మొత్తాన్ని ఒకరోజు మూడు పూటలా అన్నదానం జరిపించాలి అన్న గొప్ప సంకల్పంతో 16 .07. 2025న ఉదయం పొంగలి వడ ఉప్మా సాంబార్ మధ్యాహ్నం కలర్ రైస్ ఉల్లిగడ్డ కుర్మా, గోంగూర పెరుగు చెట్నీ, తెల్ల అన్నం సాంబార్ రసం మజ్జిగ పులుసు, ముందుగా పాయసం లడ్డు కారా గారా అరటిపండు, వృద్ధుల ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉండుటకు ఆపిల్ జ్యూస్ ప్యాకెట్,సాయంత్రంఅందరికీ అనువైన ఆల్పా హారం ఎవరికి కావలసిన అవసరం అయినవారికి వారి కోరిక మేరకు ప్రత్యేకమైన అద్భుతమైన మహోన్నత అన్నదాన కార్యక్రమం జరిపించారు ముక్క వారి పల్లె జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ప్రక్కన ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం
కార్యాలయం వారి అనుబంధం పెద్ద ఓరంపాడు రాళ్లచెరువు పల్లి పాపిరెడ్డిపల్లి మూడు ప్రధాన గ్రామాల మధ్యన సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు వెలసి ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు అద్భుతమైనభారీఅన్నదాన కార్యక్రమం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్లా లక్ష్మీకర్ రెడ్డి గౌరవ అధ్యక్షులు చల్లా విజయ భారతి రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది మరియు వర్కింగ్ మేనేజర్ దట్టమ్ రఘురామయ్య ఫుడ్ ఏజెన్సీ ఆర్గనైజర్ పుల్లగంటి సిద్ధమ్మ జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు ఒక ప్రత్యేక ప్రకటనలో పత్రికారంగానికి తెలిపారు.



ఎవరైనా పుట్టిన రోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన దాతలు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రత్యేకంగా తెలిపారు 9703105755,7893603901,9440883354, 9030068619,7386101853.

# 436 రూపాయలతో రెండు లక్షల రూపాయల బీమా

- కుటుంబానికి ఎంతో ఆసరా
- ఇద్దరికి భీమా చెక్కుల పంపిణీ
- బీమా పథకాలు అందరూ చేపించుకోవాలి - ఎల్ డి ఎం ఆంజనేయులు





**ఉమ్మడి కడప జిల్లా,జూలై 17 (జన సముద్రం న్యూస్):**

దేశాభివృద్ధికి కుటుంబాలే మూలమని తక్కువ ప్రీమియంకేఇన్సూరెన్స్ పథకాలను తీసుకువచ్చిందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద నమోదు చేసుకుని మృతి చెందిన చిన్నవరంపాడు కమ్మపల్లికి చెందిన కొప్పుల రవికుమార్, ఓబులువారిపల్లి గ్రామపంచాయతీలోని బొంతవారి పల్లికి చెందిన జవ్వాజి లక్ష్మయ్య వారి కుటుంబాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచ్ ద్వారా వారి భార్యలకు బ్యాంక్ మేనేజర్ డివి ప్రసాద్ రెడ్డి, నాబార్డ్ డిడిఎం విజయ్ విహారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగార్జున, ఎస్బిఐ అధికారి వన్నూరు భాష ల చేతుల మీద ఎల్ డి ఎం ఆంజనేయులు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.
ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద 436 రూపాయలు బ్యాంకులో చెల్లించి ఇన్సూరెన్స్ ను తీసుకోవడం ద్వారా 18 నుండి 50 సంవత్సరాల లోపు ఉన్నవారు ఎలాంటి కారణం లేకుండా మృతి చెందినావారికుటుంబాలకురెండు లక్షల రూపాయలు బీమా సొమ్ములు వారి నామినీలకు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద 20 రూపాయల చెల్లింపు ద్వారా 2 లక్షల రూపాయల ప్రమాద బీమా కూడా వర్తిస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ బ్యాంకుల ఆధ్వర్యంలో ఎన్నో ఉపయోగమైన పథకాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు పిహరిబాబు,పిప్రతాప్,కేశ్రీహరిబాబు,సుబ్బరాయుడు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా పోలేపల్లి ఉదయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక..



**దామరచర్ల మండలం.జులై 17.(జనసముద్రం న్యూస్):**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నల్లగొండ జిల్లా 23వ మహాసభ దేవరకొండ పట్టణంలోని మందాడి నరసింహారెడ్డి ప్రాంగణంలో వందలాది మంది ప్రతినిధులతో పెద్ద ఎత్తున నిర్వహించారు,ఇట్టి సందర్భంగా సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా సమితి కౌన్సిల్ సభ్యుడిగా సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లిఉదయ్కుమార్నిఏకాగ్రీవంగాఎన్నుకున్నారు ,అనంతరం సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ నామీద ఉంచిన బాధ్యతను సొంత ప్రయోజనాల కన్నా పార్టీ ప్రయోజనాలు ప్రధానంగా భావించి సక్రమంగా నెరవేస్తానని పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా మండల వ్యాప్తంగా ఎర్రజెండా ప్రతిష్టతను పెంచేందుకు నా వంతుగా కృషి చేస్తానని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నప్రజావ్యతిరేకవిధానాలనుసామ్రాజ్యవాద పెట్టుబడిదారులను పెంచి పోషిస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుషత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అలాగే మండల వ్యాప్తంగా అసైన్డ్ పోడు భూములను సాగు చేసుకుంటున్న పేద రైతులకుపట్టాలువచ్చేంతవరకురైతులను సమీకరించి పోరాటాలునిర్వహించేందుకుకార్యచరణప్రకటిస్తామని అన్నారు,అలాగే మండలం ఒకవైపు అభివృద్ధి చెందుతున్నా మండలంలో మరోవైపు భారీ చిన్న తరహాపరిశ్రమలవల్ల గాలి కాలుష్యం శబ్ద కాలుష్యం వాతావరణ కాలుష్యాలు పెరిగిపోయి ప్రజలు అనేక విధాలుగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయేందుకు తన వంతుగా ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు సంసిద్ధంగా ఉన్నామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గత 100 సంవత్సరాలు పేద ప్రజల పక్షాన వారి సమస్యలను ఎజెండాగా చేసుకుని ప్రజా పోరు చేసిన విషయాన్ని వాడవాడలా వివరించి పార్టీని బలోపేతం చేసేందుకు శాఖలు పెంచేందుకుతన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

# పీఎం శ్రీ వింగ్ సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్







**దొనకొండ జులై 17 ,జనసముద్రంన్యూస్ :**

మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ హై స్కూల్ నందు రాష్ట్ర పీఎం శ్రీ వింగ్ సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశీలకులుపుల్లట రమేష్ సందర్శించి పాఠశాలను అన్ని విషయాలలో గల ప్రగతిని పరిశీలించారు పాఠశాలలో జరిగే పీఎం శ్రీ వింగ్ క్రింద జరిగే కార్యక్రమాలనుస్వయంగాపరిశీలించిసంతృప్తివ్యక్తపరిచినారు . పాల్ ల్యాబ్, ఎలక్ట్రానిక్స్ ల్యాబ్ టైలరింగ్ ల్యాబ్ బ్యాంకింగ్ మొదలైన ఒకేషనల్ కోర్సులు జరిగే విధానమును పరిశీలించినారు పాఠశాలలో గలఅన్నితరగతులనుస్వయంగాపరిశీలించివిద్యార్థులతోమాట్లాడి సంతృప్తివ్యక్తపరిచినారు.
విద్యార్థులందరూ ప్రభుత్వం వారు కల్పించిన సౌకర్యాలను చక్కగా వినియోగించుకోవాలని కోరినారు. విద్యార్థులందరూ వారికి ఇచ్చిన మూడు జతల యూనిఫాం లను అందరూ వేసుకున్నారా త్వరగా కొట్టించుకొని పాఠశాలకు చక్కగా రావాలని కోరినారు. గణితము ఆంగ్లము మరియు సోషల్ సబ్జెక్టులలో విద్యార్థుల ప్రగతిని పరిశీలించినారు. పాఠశాలలో గల ఫిజికల్ సైన్స్ బయలాజికల్ సైన్స్ ప్రయోగశాలలను కూడా సందర్శించి సంతృప్తి వ్యక్తపరిచినారు.
పాఠ్యాంశములు బోధించేటప్పుడు విద్యార్థులకు తప్పనిసరిగా ప్రయోగశాలలో ప్రయోగములు చేయడంద్వారావిద్యాబోధన చేయాలని సూచించారు. పాఠశాలలో గల ఎన్సిసి యూనిట్ మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ వింగ్ లను పరిశీలించినారు. పాఠశాల ఆవరణలోగలక్రీడాప్రాంగణములను కోకో వాలీబాల్ బాస్కెట్బాల్ మరియు ఇతర కోర్టులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల యొక్క మరుగుదొడ్లను కూడా పరిశీలించారు.
మంచినీరు తాగునీరు పాఠశాలలో గల ఫర్నిచర్ అన్నిటిని పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సరస్వతీ దేవి విగ్రహమును పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు విద్యార్థులు స్టడీ మరియు ప్రేయర్ జరుపుకోవాలనివీలుగాపాఠశాలఆవరణలోఏర్పాటుచేసినచెట్లనుపరిశీలించిసంతృప్తివ్యక్తపరిచారు

# తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ పాడే మోసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూలై 17 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

బుధవారం నాడు గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పారిశ్రామికవేత్త కరుటూరి ధనుంజయ్ తండ్రిగారు కరుటూరి సూర్యా రావు స్వర్గస్తులు అయ్యారు.తెలుగుదేశం పార్టీ నాయకులు మరియుదుద్దుకూరు మాజీ సర్పంచ్ గా పనిచేశారు
కరుటూరి సూర్యారావు అంత్యక్రియల్లో పాల్గొని, పాడే మోసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**రానున్న స్థానిక సంస్థలలో కాంగ్రెస్ కార్యకర్తలను సర్పంచులు గా, ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా, మున్సిపల్ కౌన్సిలర్ గా చేయడమే నా దేహం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

భువనగిరి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించి ఢిల్లీకి రాజు అయిన తల్లికి కొడుకే అయినట్లుగా అధికారికంగా ఎమ్మెల్యే అయినా ఎంపీ అయినా మంత్రి అయినా పార్టీకి అందరం విధేయులమని పార్టీ కార్యాలయం గుడి లాంటిది కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రావడం ఎన్నో సంవత్సరాలుగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లేకపోవడం ఇప్పుడు కార్యాలయాన్ని ఏర్పరచుకోవడం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండం సంజీవరెడ్డి గారిని అభినందించడం అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మన కుటుంబ సభ్యునిగాను భావించడం అధికారంలో ఉన్న నా మంత్రి పదవినైన కార్యకర్త ద్వారానే వచ్చిందని నేను భావిస్తున్నాను కావున రానున్న స్థానిక సంస్థ ఎన్నికలు అవి కార్యకర్తల ఎన్నికలు కాబట్టి కార్యకర్తలను గెలిపించే బాధ్యత ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ప్రత్యేకంగా యాదాద్రి భువనగిరి జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ వహించి






కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి సర్పంచులుగా ఎంపీటీసీలుగా జెడ్పిటిసిలుగా మున్సిపల్ కౌన్సిలర్ గా ఎంపీపీలుగా అన్నిటిని కైవసం చేసుకునే విధంగా స్థానిక ఎమ్మెల్యేలతో సర్దుబాటులు చేసుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గెలిపించే బాధ్యత ఆనాడు నన్ను భువనగిరి పార్లమెంటు సభ్యునిగా గెలిపించి పునర్జన్మనిచ్చిన ఈ ప్రాంత కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలకు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ద్వారా అన్ని పనులను ప్రజా సమస్యలను అనునిత్యం పరిష్కరించే విధంగా జిల్లా మండల పట్టణ పార్టీ అధ్యక్షులను కృషి చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందం సంజీవరెడ్డి జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాష్ట్రస్థాయి కోఆర్డినేటర్ పూతన ప్రమోద్ కుమార్ జనగాం ఉపేందర్ రెడ్డి ఎల్లముల సంజీవరెడ్డి బర్రె జహంగీర్ యాదగిరి గౌడ్ పడిగెల ప్రదీప్ పిట్టల బాలరాజ్ శ్యామ్ గౌడ్ మార్కెట్ చైర్మన్ వెంకటేశం కృష్ణారెడ్డి సిరికొండ శివకుమార్ గుమ్మిడి రమేష్ రాచమల్ల రమేష్ మంచు కంటి కృష్ణమూర్తి సామల రవీందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో చండి యాగం సంపూర్ణం

### వైభవంగా ముగిసిన పంచకుండాత్మక చండీ కుబేర పాశుపత యాగం






జనసముద్రం న్యూస్ జూలై 17,ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండలం దూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ మండల కోశాధికారి నందనం రవి హైదరాబాద్ కాచిగూడ తుల్జాభవన్ లో జరిగిన చండీయాగంలో పాల్గొనీ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా సంకల్పంతో దూపదీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు కొనసాగిన పంచకుండాత్మక చండీ కుబేర పాశుపత యాగం బుధవారం ముగిసింది. రాష్ట్ర సంఘం అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని తుల్జాభవాని ధర్మశాల కాచిగూడ లో ఈ యాగం సోమవారం ప్రారంభమైంది. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖల సహకారముతో యాగం కొనసాగిందని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని తద్వారా రాష్ట్రంలోని ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని, రాష్ట్రం ఆర్థిక పరిపుష్టిని సాధించాలని కాంక్షిస్తూ, చండీ అమ్మవారిని ప్రార్థిస్తూ,పంచకుండాత్మక చండీ కుబేర పాశుపత యాగం లో వేద పండితులైన రిత్వికులతో సంప్రదాయ శాస్త్రోక్తంగా యాగం వైభవంగా నిర్వహించినట్లు వివరించారు.

మంగళవారం రోజున రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరుకాగా అర్చకులు పూర్ణకుంభస్వాగతంపలికారు. అర్చకులునిర్వహిస్తున్న యాగ సంకల్పము పట్ల ఆమె అభినందించారు. బుధవారం పూర్ణాహుతితో పంచకుండాత్మక చండీ కుబేర పాశుపతయాగం ముగిసింది. జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ధూప దీప నైవేద్య అర్చకులు తరలి రావడం పట్ల వాసుదేవ శర్మ కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి, అన్నావజ్జల ప్రసాద శర్మ, కార్యనిర్వాహక అధ్యక్షులు పిండిప్రోలు నాగదక్షిణమూర్తి, అన్నం పట్ల ఫణి కుమార్ శర్మ, కన్వీనర్లు శరీరంగం గోపి కృష్ణమాచార్యులు, హరి కీర్తి అమరేశ్వర శర్మ, శ్రీమతి కొండూరు విజయలక్ష్మి, కోశాధికారి నందనం హరికిషన్, అధికార ప్రతినిధులు మరిగంటి భార్గవాచార్యులు, జీవీ లక్ష్మీకాంతాచార్యులు, సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీరంగం రామాచార్యులు, కోశాధికారి శ్రీరంగం నరసింహామూర్తి, హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల అర్చకులు పాల్గొన్నారు.

## సారాయి, బెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసులలో పట్టుబడినటువంటి వాహనాలను బహిరంగ వేలం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జూలై 17

మహబూబాబాద్ జిల్లా లో సారాయి, బెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసులలో పట్టుబడినటువంటి వాహనాలను వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి . అంజన్ రావు మరియు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి బి . కిరణ్ ఆదేశాల మేరకు తేది 23.07.2025 బుధవారం నాడు ఉదయం 10:00 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ మహబూబాబాద్ నందు బహిరంగ వేలం పాట డిపి ఈ ఓ మహబూబాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడును.

ఇట్టి వేలంపాటలో పాల్గొనదలచిన వారికి సూచనలు: ఇట్టి వేలంపాటలో పాల్గొనదలచిన వారు అట్టి వాహన ధర లో 50% డిస్ట్రిక్టు ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ మహబూబాబాద్ పేరున డిడి తీయవలెను.

ఇట్టివేలంపాటలోఉంచబడినవాహనాలుమహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ తో పాటు , కురవి, , డోర్నకల్, గార్ల పోలీస్ స్టేషన్లలో కూడా కలవు.

ఇట్టివాహనాలవివరాలుఎక్సైజ్‌స్టేషన్‌మహబూబాబాద్ నందు కలవు, ఇట్టి వేలంపాటలో పాల్గొనదలచిన వారు ముందుగా వాహనాలను చూసుకుని వేలం పాటలో పాల్గొనగలరు.

వేలంపాటలో పాల్గొని వేలంలో వాహనం వచ్చిన తర్వాత అట్టి వాహనం తీసుకోని యెడల అతని యొక్క డిడి (జప్తు )చేయడం జరుగుతుంది.

ఒకవేళ వేలంపాటలో పాల్గొని వాహనం రాకుంటే వారి డిడి వారికి తిరిగి ఇవ్వబడును.

వేలంపాటలో పాల్గొనదలచిన వారు ప్రతి వాహనంకు విడిగా అట్టి వాహనం యొక్క అప్సెట్ ప్రైస్ లో సగం(50%) డిడి చెల్లించవలెను

మరియు దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ కూడా సమర్పించవలెను.

వేలంపాటకు దరఖాస్తులు రేపటినుండి అనగా 17.07.2025 నుండి 22.07.2025 సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే తీసుకోబడతాయి.

వేలంపాటరోజుఅనగా23.07.2025నాడు ఎలాంటి దరఖాస్తులు తీసుకోబడవు.

వేలం పాటలో వాహనం తీసుకున్నవారు అదే రోజు మొత్తం అమౌంట్ మరియు జీఎస్టీ (12 % లేదా 18%)తో కలిపి చెల్లించాలి.జి.చిరంజీవి

ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మహబూబాబాద్

## తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారితో ముగిసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతల సమావేశం

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయం. దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలి.

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరపున ఇన్‌ఛార్జీగా ఇకపై బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారు.

కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరపున ముందుకు తీసుకుపోవాలని, సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలని నిర్ణయం.

సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయం.

పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలన్న కేటీఆర్ సూచన.





పది సంవత్సరాల కాలంలో సింగరేణితో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో కేసీఆర్ గారు పనిచేశారు

కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణలను తీవ్రంగా వ్యతిరేకించింది మన పార్టీ.

కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయం.

సింగరేణి గనుల ప్రైవేటీకరణ కోసం బీజేపీతో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని నిర్ణయం.

బొగ్గు గని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుంది. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతుంది

కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుంది. ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసినా చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తుంది త్వరలోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుంది.

## పుట్టగూడెం తండా పాఠశాల భవనం మంజూరుకై వినతిపత్రం

యాదాద్రి భువనగిరి జిల్లా ,(జులై.17) జనసముద్రం న్యూస్

రాజపేట మండల కేంద్రంలో వివిధ శంకుస్థాపనల కార్యక్రమంలో భాగంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి రాజపేట ఎంఈఓ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ కలిసి పుట్టగూడెం తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య రాజపేట మండలంలోని అత్యధిక విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి స్కూలు భవనాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న భవనాలు 35 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల శిథిలావస్తుకు రావడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.



ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే భవనం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు ల సమీక్ష సమావేశం.



జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో రోడ్లు & భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల ప్రక్రియ పై సమీక్షించారు.

ఈసమీక్షా సమావేశంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి కోరిక మేరకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి భువనగిరిలో ఆర్డీవో కార్యాలయం మరియు పురాతనమైన శిథిలా వ్యవస్థలో ఉన్న భువనగిరి తహసిల్దార్ కార్యాలయాలను నూతన భవనాల నిర్మాణం చెయ్యాలని కోరగా వెంటనే మంత్రి స్పందించి ఆర్డీవో కార్యాలయానికి ఐదు కోట్ల రూపాయలు తహసిల్దార్ కార్యాలయానికి 3.50 కోట్ల రూపాయలతోనిర్మిస్తామని మంజూరు చేస్తున్నట్లు సమీక్షా సమావేశంలో ప్రకటించడం జరిగింది

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థలఅదనపుకలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు.



( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు

తెలంగాణ.ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి సిట్ దర్యాప్తు వేగంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు విచారణకు హాజరు కావాలని సిట్ నుంచి నోటీసులు జారీ అయ్యాయి. ఈ కేసులో వాంగ్మూలం నమోదు చేయాలని కోరుతూ ఈ గురువారం లోపు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని సూచించింది.

## పేద ప్రజలకు లైన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు మరువలేనివి డిస్టిక్ డిఎన్టి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు




తుంగతుర్తి జనసముద్రం న్యూస్ న్యూస్ జూలై 17

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక శ్రీ మార్కండేయ పద్మశాలి భవన్ నూతనంగా ఏర్పాటు చేయబడిన లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డిస్టిక్ డిఎంటి గుడిపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... కొత్తగా నియమితులైన లైన్స్ క్లబ్ ఏర్పాటు 1915లో జరిగింది ఈ లైన్స్ క్లబ్ ప్రారంభమై రెండు వందలకు పైగా దేశాలలో సేవలు అందిస్తుంది సుమారుగా 14 లక్షల మంది సభ్యత్వం పొందిన ఈ లైన్స్ క్లబ్ చేసేటువంటి సేవలు చిరస్మరణీయమని పేద ప్రజలను ఆదుకోవడం విపత్తు కార్యాలను చూసుకోవడం ఏ చిన్న ఆపద అయిన దగ్గరుండి చేయడం జరుగుతుంది తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నూతన అధ్యక్షులుగా... పాలవరపు సంతోష్ ప్రధాన కార్యదర్శి పులుసు వెంకన్న కోశాధికారి గుండ గాని రాము ఉపాధ్యక్షులుగా తల్లాడ కేదారి జాయింట్ సెక్రెటరీగా ఎనగందుల యాదగిరి కార్యదర్శులుగా గుడిపాటి సైదులు ఓరుగంటి శ్రీనివాస్ సుభాష్ మల్లయ్య తాళ్లపల్లి యాదగిరి గుద్ధ భాస్కర్ ఎనగందుల సంజీవ పులుసు వెంకటనారాయణ గౌడ్ చింతకుంట్ల అంబేద్కర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి లతా విజయకుమార్ రెడ్డి ఇండక్షన్ ఆఫీసర్ సతీష్ కుమార్ సూర్యాపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు సుధాకర్ కొండల్ రెడ్డి వంగాల వెంకన్న గుజ్జ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

తుంగతుర్తి లైన్స్ క్లబ్ ను ఏర్పాటు చేసినటువంటి నల్గొండ లైన్స్ క్లబ్ గవర్నర్ ప్రభాకర్ రెడ్డి ఎర్రాల చీఫ్ గెస్ట్ ఆఫ్ హానర్ దోసపాటి గోపాల్ మాజీ శాసనసభ్యులు కొత్తగా ఏర్పడినటువంటి తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ముందు ముందు అభివృద్ధి పదంలో పయనిస్తామని వృద్ధులకు వితంతువులకు పేద విద్యార్థులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు

## పాలెం నూతన ఏడిఆర్ గా డాక్టర్ టి రాంప్రకాష్



జనసముద్రం న్యూస్ జూలై 17

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం అసోసియేషన్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ పాలెం ఏడిఆర్‌గా దట్ రాంప్రకాష్ బుధవారం సాయంత్రం నియమించడం జరిగింది 2000 సంవత్సరం 2010 సంవత్సరం వరకు పాలెం ప్రాంతీయ పరిశోధన స్థానంలో భూసార పరిశ్రమ శాస్త్రవేత్తగా పనిచేశారు 2011 నుండి తిరిగి ఆయన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని కలుపు నియంత్రణ విభాగంలో పనిచేశారు అనంతరం గా బుధవారం సాయంత్రం ఏ డియర్ తీసుకున్నారు బాధ్యతలు తీసుకున్నారు

## పచ్చని తెలంగాణే లక్ష్యంగా వనమహోత్సవం - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జులై 17)

బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలో ఎక్సైజ్ శాఖ మరియు అటవీ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని,ఈత మొక్కలను నాటిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గౌడ వృత్తిని కాపాడి,ఈత మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మధు సుధన్ గౌడ్ కు, అధికారులకు అభినందనలు తెలియజేసారు. ఈత కల్లు ఆరోగ్యానికి మంచిదని తేలిపారు. 3,4 సంవత్సరాలు చెట్లను కాపాడండి,ఆ తర్వాత ఈత కల్లు త్రాగేవారే కాపాడుతారనీ అన్నారు .

కాశీంపూర్,మల్కాన్ గిరి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని అందరూ మొక్కలు నాటాలని అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ భూముల్లో ఈత మొక్కలను నాటే ప్రయత్నం చేస్తామని అన్నారు. వనమహోత్సవ కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. సరైన సమయంలో వర్షాలు పడాలన్న,వాతావరణం సమతుల్యంగా ఉండాలన్న మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంధన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 22వ వార్డులో నిర్వహించే బోనాల పండుగకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆహ్వానించిన వార్డు కాంగ్రెస్ నాయకులు.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు భగత్ సింగ్ కాలనీలో వెలసిన కట్ట పోచమ్మ, కట్టమైసమ్మ ఆలయంలో ఈ నెల 17వ తేదీ 18వ తేదీ బోనాల పండుగకు రావలసిందిగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్నుఆయననివాసంకువెళ్లిఆహ్వానించారు.సందర్భంగాఆలయ కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, ఆలయ కమిటీ సలహాదారులు నడికుడ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ రేపు జరగబోయే బోనాల పండుగకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక మాజీ వార్డ్ కౌన్సిలర్ నడికూడా సరిత యాదగిరి యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు . అదేవిధంగాకట్ట పోచమ్మ, కట్ట మైసమ్మ అమ్మవార్ల కు పట్టు వస్త్రాలుసమర్పించిప్రత్యేకపూజలు నిర్వహించనున్నారని అన్నారు. అదేవిధంగా



ఆలయం ప్రాంగణంలో దాతల సహకారంతో నిర్మించిన అన్నదాన సత్రం భవనాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించనున్నారని కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ను ఆహ్వానించిన వారిలో వార్డు కాంగ్రెస్ నాయకులు అర్జున్ లక్ష్మణ్, రోమియో రమేష్, చింతకొండపల్లి నరసింహ యాదవ్, సిద్దటం బీరయ్య, మంగలి సురేష్, సీసీ కెమెరాల శీను, మంగలి శ్రీను, పిప్పళ్ళ వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్యాల ప్రతాప్ కు సన్మానం

కరీంనగర్(జనసముద్రం న్యూస్)(జూలై 17)

కరీంనగర్ జిల్లా డిసిసి లీగల్ సెల్ చైర్మన్ కల్లెపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కరీంనగర్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్యాల ప్రతాప్ కు బుధవారం కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదుల సమావేశం హాల్లో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్ల పంపిణీ గావించారు.

ఈ సందర్భంగా మల్యాల ప్రతాప్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ బాధ్యులు ఆర్ దేవేందర్ రెడ్డి, భుక్య రజనీష్, కొత్త



ప్రకాశ్, సయ్యద్ చాంద్, కొత్తకొండ శంకర్, సృజన్ పటేల్, బొద్దు రాజ్, కొత్త నరసింహారెడ్డి, గౌతం రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంచల లక్ష్మణ్ రావు, బద్దం నరసింహారెడ్డి, తునికి పవన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బ్లూ ఫాక్స్ మినర్వా కాఫీ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఆర్ అండ్ బి సెమీగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

జనసముద్రం న్యూస్,యాదాద్రి భువనగిరి జిల్లా

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బ్లూ ఫాక్స్ మినర్వా కాఫీ షాప్ రెస్టారెంట్, డైనింగ్ వెజ్ నాన్ వెజ్ రెస్టారెంట్ ఫ్రాంచెస్ ను బొకే ఇచ్చి స్వాగతం పలికిన టోటల్ యజమాన్యం తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఆటో గ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డివెంకటరెడ్డిరిబ్బన్‌కట్‌చేసిప్రారంభించారు. రెస్టారెంట్ యాజమాన్యం పెద్దిప్రణీత్,కొత్త కాపు రూపేష్ రెడ్డి, మనికాంత్ రెడ్డి,షైని రెడ్డి, ల ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ ఆవేజ్ చిస్తీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి నూతన బ్లూ ఫ్యాక్స్ మినర్వా కాఫీ రెస్టారెంట్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసిఉన్నతస్థానానికిఎదగాలనిఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



అలాగేనాణ్యమైనఆహారంఅందించి వినియోగదారుల ఆదరణ పొందాలని తెలిపారు.

భువనగిరి పట్టణంలో ఇలాంటి పెద్ద పెద్ద హెూటల్స్ రావడంచాలాసంతోషంఅన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జాంగిర్ పొత్తంశెట్టి వెంకట్,



కూర వెంకట్, పిట్టలు బాలరాజు, కారం కొండ వెంకటేష్ వడ్చర్ల కృష్ణ యాదవ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి,సామలరవీందర్‌ఠాగూర్‌ప్రకాష్ ఆదినారాయణ డి రాములు గంట సత్యం రంగ శ్యామ్‌గౌడ్,స్థానికవివిధపార్టీలనాయకులు,భువనగిరి పట్టణవ్యాపారవేత్తలుప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం ఒక మార్పు అభివృద్ధికి మలుపు





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.17)జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అవుషాపూర్ గ్రామంలో వనమహోత్సవంలో భాగంగా ఇంటింటికి మొక్కల పంపిణీ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్ గిరి అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా విచ్చేసి మొక్కల పంపిణీ చేయడం జరిగింది.మరియు మొక్కలను నాటడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్,అనురాగ్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కవాడి మాధవ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగయ్య ముదిరాజ్,మున్సిపల్ మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి,ఆర్‌పిలు,ఏపీఎంనరసింహులు,మధు,రాజేష్,ఇంజనీర్‌అధికారులు,అనధికారులు,మున్సిపల్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు,నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఎమ్మెల్యే కుంభం కు కలిసి వినతి పత్రం

యాదాద్రి భువనగిరి జిల్లా జనసముద్రం జిల్లా ప్రతినిధి:

1జనవరి 2025న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గా రూపాంతరం చెంది బ్యాంక్ యొక్క ఐఎఫ్ఎస్సి కోడ్ మారినందున, యాదాద్రి భువనగిరి జిల్లాలో రైతులు పొందిన రుణాలు 28.42కోట్ల రూపాయలుమాఫీజరగలేదని అట్టి మాఫీకి సంబందించిన వివరాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిశ్కారానికి క్రుషి చేయాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ యం ఆశలత తన సిబ్బందితో వలిగొండ నివాసంలో కలిసి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేసారు.

వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్



సెక్రెటరి రఘునందన్ రావు గారితో ఫోన్లో మాట్లాడి సమస్యను వెంటనే పరిశ్కరించి రైతులకు మేలు చేయాలని కోరారు.

# సంక్షేమ పథకాల కోసం నయాపైసా (లంచం) ఎవ్వరికి ఇవ్వొద్దు - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 17)

బషీరాబాద్ మండలం ఎక్మెయి గ్రామంలో పుప్పలి అలవేలుకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారులు,స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ZPHS లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే బీఎంఆర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలక్షన్స్ ఉన్నాయని, రాజకీయం చేయాలని ఎక్మెయి గ్రామానికి రాలేదని అన్నారు.

నేను ఎమ్మెల్యే ఎలక్షన్స్ ప్రచారంలో చెప్పిన కాంగ్రెస్ కి ఓటేయండి అభివృద్ధి మీ ఇంటికి వస్తుందని తెలిపానని గుర్తుచేశారు.చెప్పిన మాట ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చానని అన్నారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తాం అని ఇవ్వలేదని అన్నారు.ఎక్మెయి గ్రామంలో ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని అన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో మొదటి దశలో 44 ఇళ్లు ఇచ్చాం,త్వరలో మళ్ళీ కొన్ని ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.గతంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు,మన ప్రభుత్వంలో ఎక్మెయి లో 112 రేషన్ కార్డులు వచ్చాయి.



రానివారు దరఖాస్తు చేసుకోవాలని సుచించారు. పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.రైతు భరోసా పథకం ద్వారా 6 కోట్లు మన గ్రామానికే వచ్చాయని అన్నారు.సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గ్రామంలో రైతాంగానికి పానాది రోడ్లు వేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక,మొరం ఉచితంగా అందించాలని అధికారులను ఆదేశించారు. మున్నూరు కాపు సంఘ సభ్యుల విన్నపం మేరకు రూ.10 లక్షలు మంజూరు చేస్తానని తెలిపారు. డీఎంతో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.



బషీరాబాద్ లో ప్రజారోగ్యం కోసం 30 పడకల ఆస్పత్రిని తీసుకువచ్చాం. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని అన్నారు.విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసి,తరగతులుప్రారంభించామని తెలిపారు.దాదాపు 200 కోట్లతో లక్ష్మీనారాయణ పూర్ - మైల్వార్ వరకురోడ్డునిర్మాణపనులు జరుగుతున్నాయన్నారు. గత పాలకులు మాటలే తప్ప,పనులు ఏనాడు చేయలేదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల,గ్రామనాయకులు,గ్రామప్రజలుపాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కోరుట్ల ఒక మార్పు అభివృద్ధికి మలుపు లో భాగంగా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా.



( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైజింగ్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ సూచనలతో కోరుట్ల మునిసిపాలిటీలోనీ స్వశక్తి మహిళా భవన్ లో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా నిర్వహించడం జరిగింది ఇందులో మెప్మా ఆర్పీలు మరియు మహిళా సంఘల సభ్యులు తయారుచేసినటువంటి తినుబండారాలు ఇతర పదార్థాలను స్టాల్స్ లా ఏర్పాటుచేసి విక్రయిస్తున్నారు. మరియు పలువార్డులలో తడి చెత్త పొడి చెత్త హానికార చెత్త మరియు ప్లాస్టిక్ నిషేధం గురించి మహిళా సంఘాల సభ్యులు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్, మెప్మా టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్ , సి.ఓ.లు సంధ్య, గంగరాణి మెప్మా సిబ్బంది, మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ,(జులై.17)జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల పరిధిలోని రాయరావు పేట గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన స్వర్గీయ గంగదారి ఉమ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,తమ వంతు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగోల్ల సత్యనారాయణ,నాశబోయిన సాయి,చినాల రాజు,కిరణ్,ఎరుకల సాయి,బొర్ర వెంకటేష్,యాదగిరి,గంగదారి కృష్ణ వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.



# సిఐటియులో నూతన చేరికలు

జనసముద్రం మందమర్రి జూలై 17

సిఐటియుకార్మికసమస్యలపైకల్పిస్తున్నఅవగాహనలక ు ఆకర్షతులై కాసిపేట 2 గని కార్మికులు సురేష్ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచిన సంఘం స్ట్రక్చర్ సమావేశాలలో మాట్లాడుతున్నామని చెబుతూ కాలపరిమితులులేని కమిటీల పేర్లు చెప్పి కాలం గడుపుతున్నారు తప్ప సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికే క్యాడర్ స్కీములు,కమిటీల పేరుతో ఆరు నెలలు గడిపారని,మారుపేర్ల తో సమస్యపై గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో కమిటీ అని చెప్పి ప్రభుత్వం చేతుల్లోఉందని చేతులెత్తేసారని,ఇక కార్మికులందరూ ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న సొంతింటి కల కమిటీ ఊసే ఎత్తడం లేదని, యాజమాన్యం ఎంతో ఖర్చు పెట్టి కొత్త క్వార్టర్లు కడుతున్నామంటే వ్యతిరేకించకుండా చూస్తూ ఉండిపోవడం ఏ విధంగా సరైనదని దానికి బదులు ఎవరి క్వార్టర్ వారికే ఇస్తే యాజమాన్యంపై ఎలాంటి భారం పడకుండా సొంతింటి కల నెరవేరుతుందని, పెర్క్స్ పై ఆదాయపన్ను మాఫీలో అధికారులకు లేని



అడ్డంకి కార్మికులకు ఎందుకు వస్తుందో స్ట్రక్చరల్ సమావేశాల్లో ప్రశ్నించకుండా కాల పరిమితి లేని కమిటీకి ఒప్పుకున్న ఘనత ఈ గుర్తింపు సంఘానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు.ఇప్పటికే లాభాలు ప్రకటించాల్సిన యాజమాన్యం ప్రకటించకుండా ఆలస్యం చేయడం సరికాదని ఈ నెలలో లాభాలు ప్రకటించి వాటా చెల్లించాలని, సింగరేణిలో నిర్వహించిన ఎన్నికలకు రెండు సంవత్సరాల కాలపరిమితి గడువు ముగియ వస్తున్నందున వెంటనే గెలిచిన సంఘం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ప్రాతినిధ్య సంఘం పదేపదే వినతి పత్రాలు ఇస్తూ శాలువాలు,బొకేలకే పరిమితమయ్యారని, మరోవైపు బిజెపి ప్రభుత్వం తెస్తున్న పని గంటల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సమ్మెకు మద్దతు తెలిపిన ఐ.ఎన్.టి.యు.సి. అసంఘటిత రంగంలో పని గంటల పెంపుకై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై కనీస వేతనాల చైర్మన్ స్పందించి తన వైఖరి



తెలియజేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలపై అనునిత్యం అవగాహన కల్పించడానికి క్లాసులు నిర్వహిస్తూ ముందుకు పోతున్నామని, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో కార్మికులందరూ భాగస్వామ్యం కావాలని, నిజాయితీగా పనిచేసే యూనియన్ లో ఉండి సమస్యలపై అటు యాజమాన్యం ప్రభుత్వాలతో పోరాటాలు చేసేలా సన్నద్ధం కావాలని ఆయన కార్మికులను కోరారు.

ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటస్వామి,అల్లి రాజేందర్,రాష్ట్ర నాయకులు నరహరి, ప్రచార కార్యదర్శి మెండు శ్రీనివాస్,పిట్ సెక్రటరీ బుద్ధ సురేష్, ధనిశెట్టి సురేష్,కటకం రమేష్, మహేష్,నవీన్, పంబాల హనుమంతు, శరణ్‌రాజశేఖర్,వినోద్,వెంకటేష్,సంతోష్, చైతన్య,రాజశేఖర్,సంపత్,రాజు,వెంకటేశ్,రాము,రంజిత్,గురు తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# జీవితం మీద విరక్తి చెంది వృద్ధుని ఆత్మహత్య



జనసముద్రంన్యూస్ రామకృష్ణాపూర్ జూలై17
రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గద్దెరాగడిలో గల సాయికుటీర్ ఏరియాలో నివాసం ఉండే చింతల సుధాకర్ వయసు 71 సంవత్సరాలు కుటుంబ సభ్యులతో సరిగ్గా మాట్లాడకుండా ఉండేవాడని, మానసికంగా ఒంటరి అనే ఆలోచనలతో బాధపడుతూ, జీవితం మీద విరక్తితో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని, కుటుంబ సభ్యులు ఇచ్చిన దరఖాస్తు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమం కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

## రాగంపేటలో మండల కాంగ్రెస్ అధ్యక్షుని ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం



చొప్పదండి(జనసముద్రం న్యూస్)జూలై17:
పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాగంపేటలో గ్రామ ఇంచార్జి మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, గ్రామశాఖ అధ్యక్షుడు ఈర్ల స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి, గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంగారి సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధిని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, చీకటి కుమారస్వామి, కడారి శంకర్, జక్కుల అనిల్ కుమార్, పెరుమాండ్ల రవి, దూస కైలాసపతి, కళ్యాణపు శ్రీనివాస్, జహంగీర్, కుంచేళ్ల. బాలకిషన్, కల్లెం. రవీందర్ రెడ్డి, బుస.భీమయ్య, ఎండి.పాషా, ఎరుకల.పరశురాములగౌడ్, శ్రీనివాస్ గౌడ్, కసుకట్ల సురేష్, ఈర్ల.కుమార్, మామిడి.శ్రావణ్, సింగసాని.ఓదయ్య, బతవేణి.లచ్చయ్య, కోమల్ల.అశోక్, దీకొండ.రాజు, దీకొండ.స్వామి, ఎలిగేటి.శ్రీనివాస్ గ్రామంలోని కుల సంఘాల అధ్యక్షులు బొమ్మరవేణి.భూమయ్య, ఆవుల.రాజయ్య, ఉడుత.రాజేశం, దీకొండ.రత్నసాయి, జక్కుల జనార్ధన్, పల్లపు కుమార్, ఇరుకుల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే డే కార్యక్రమాన్ని నిర్వహించిన కోరుట్ల మున్సిపల్ కమిషనర్.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు మున్సిపల్ కమిషనర్ రవీందర్.



( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )
జగిత్యాల జిల్లా కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాంలో భాగంగా నమస్తే డే (నమస్తే డే) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు మరియు వేస్ట్ పికర్ కి ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం ఈ కేవైసీ చేయించడం జరిగింది. అలాగే పారిశుధ్యకార్మికులకు పి.పి.ఈ వ్యక్తిగత రక్షణ పరికరాలు. పర్సనల్ ఈక్వుప్మెంట్స్. గురించి అవగాహన కల్పించడంతోపాటు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ కూడా వీటి గురించి అవగాహన కల్పించి వారికి వ్యక్తిగత రక్షణ కిట్స్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు. సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ విధులు నిర్వహిస్తున్నప్పుడు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కిట్స్ ధరించాలని తెలపడం జరిగింది మరియు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ మరియు వేస్ట్ పికర్స్ ఆయుష్మాన్ భారత్ కార్డు తీసుకోవాలని దానివల్ల లైఫ్ ఇన్సూరెన్స్ లాంటివి లాభాలు పొందుతారని తెలిపారు.
కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ , సానిటరీ జవాన్లు, పారిశుద్ధ కార్మికులు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు పాల్గొన్నారు.

# ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు సన్మానం.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )
ఇటీవల ఎన్నికల్లో గెలిచిన జిల్లా జర్నలిస్టు యూనియన్ కార్యవర్గాన్ని జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.
సందర్భంగా ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ బారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా మీడియా ఉందని, మీడియాలో వచ్చిన కథనాలతో సమాజంలో ఎన్నో సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ నిస్వార్ధంగా సేవ చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మీడియా సభ్యులను గుర్తించి తమకు సన్మానం చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి



సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు హరికృష్ణ, హైదర్ అలీ సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్, సాకేత, జమీర్ అలీ, శమ్ము గౌస్ తదితరులు పాల్గొన్నారు.
కార్యక్రమానికి జగిత్యాల జిల్లా ముస్లిం కేంద్ర కమిటీ ఇతర నాయకులు ఖాజా లియాఖత్ అలీ మొహిన్

# బిజెపి నాయకుల ముందస్తు అక్రమ అరెస్ట్

జనసముద్రం న్యూస్ : జూలై 17 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి 16నెలలు గడిచిన తెలంగాణ ప్రజలకు ఏం చేశారని తెలంగాణ ఇందిరా మహిళా శక్తి సంబరాలపేరుతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ , మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క , వ్యవసాయ, మార్కెటింగ్ కోఆపరేటివ్ , చేనేత టెక్స్ టైల్స్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఐటీ, పరిశ్రమ%ల%వాణిజ్యం , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పెద్దపల్లి సభకు వస్తున్న నేపథ్యంలో పెద్దపల్లి బీజేపీ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ పెద్దపల్లి మండల బిజెపి అధ్యక్షులు వేల్పుల రమేష్ ని ఉదయం 7 గం.ల సమయంలో ఇంటి వద్ద బలవంతముగా ముందస్తుగా అక్రమ అరెస్ట్ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణ మరియు మండల బిజెపి అధ్యక్షులు పెంజర్ల రాకేష్ , వేల్పుల రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అక్రమ అరెస్టులు ఉండయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం జరిగినది కానీ గత బి ఆర్ ఎస్ పార్టీలో కన్నా ఎక్కువ అక్రమ అరెస్టు జరుగుతున్నాయి వాపోయారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి చేయూత పథకం కింద నెలకి 2,500 ఇస్తామని చెప్పి ఇచ్చారా! , ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తా అన్నారు ఇచ్చారా, ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తా అన్నారు కేవలం 50 శాతం మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారు, మిగతా 50% రుణమాఫీ చేస్తున్నందుకు వస్తున్నారా, కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేరు మీద 2,50000 కలుపుకొని మీ ప్రభుత్వం ప్రతి ఇల్లు లేని పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇల్లు ఇస్తామని ఎన్నికలలో చెప్పి కొంత మందికే ఇచ్చి అది కూడా మీ కార్యకర్తలకే ఇస్తున్నందుకు వస్తున్నారా!
పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డకి తులం బంగారం ఇస్తా అన్నారు ఇవ్వడం మాకు కుదరదు అని చెప్పడానికి వచ్చారా!
అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా పెద్దపల్లికి విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రులను మేము బిజెపి తరఫున



అడ్డుకుంటామని ముందుగానే ఉదయాన్నే పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చారు అని అన్నారు. బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ గ మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించారు అలాగే మహిళలకు మహిళా సంఘాలకు ఇచ్చే ప్రతి ఒక్క లోను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని అధ్యక్షులు వారు చెప్పినారు వెంటనే ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకోలు ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి అలాగే గాంధీ భవన్ ముట్టడి ఒక మినిస్టర్ ఎమ్మెల్యేలను కూడా ప్రజల్లో తిరగకుండా అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాజాం మహంత కృష్ణ కూనపల్లి మధుకర్ బోదాసు అంజి పదాల శ్రీను నక్క శ్రీను పాల్గొన్నారు

# ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి పట్టణం ఏఆర్ గార్డెన్స్ లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , కలెక్టర్హనుమంత రావు అడిషనల్ కలెక్టర్ భాస్కర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ
- ప్రజా ప్రభుత్వంలో మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామని ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరు పైనే మంజూరు చేసామని అన్నారు.
- ఐకేపీ సెంటర్ల ద్వారా అధికశాతం వడ్ల కొనుగోలు జరిగిందని అన్నారు..
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని అన్నారు.
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు..
- మహిళలు రాజకీయాలలో మరియు అన్ని



రంగాలలో ముందుండాలని అన్నారు...
- గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అయిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తుందని అన్నారు.
- రుణ బీమా సంధుపాయం కల్పిస్తుందని, మహిళా సభ్యురాలు ప్రమాదవశాత్తు మరణిస్తే 10లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు..
- గత ప్రభుత్వంలో ఏ ఒక్కరికి కూడా రేషన్



కార్డు ఇయ్యలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదవారికి రేషన్ కార్డు ఇస్తున్నామని అన్నారు..
- ఈ నెల 14న తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డు పంపిణీ మొదలుచేసారని అతి త్వరలో భువనగిరి నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డు పంపిణీ చేస్తామని అన్నారు.






fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# వికలాంగులకు పెన్షన్లు హామీ ఇచ్చిన ప్రకారం నెరవేర్చాలి మందకృష్ణ మాదిగ

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 17**

వికలాంగులకు,పెన్షన్ దారులకు ఎన్నికల ముందు ఇచ్చినహామీప్రకారంపెన్షన్పెంచిఅందించడంతోపాటు వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరిలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 13న హైదరాబాదులో జరగనున్న వికలాంగుల మరియు చేయూత పెన్షన్దారుల మహా గర్జన సభ విజయవంతం చేయాలని సన్నాహ సదస్సు జరిగింది.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని రేవంత్ సర్కారు వెంటనే అమలు చేయాలని లేదంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేయాల నిడిమాండ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలుపొంది 19 నెలలుగడుస్తున్న ఇచ్చినా హమిని నిలబెట్టుకపోవడం సరికాదని తెలిపారు. వికలాంగుల పెన్షన్ 6000కు,చేయూత పెన్షన్ 4వేలకు కండరాల క్షీణత వారికి పెన్షన్ 15 వేలకు పెంచాలని,వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయాలని వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు.ఆరోగ్యశ్రీ పథకం,పెన్షన్ పెంపు ఆరు కిలోల బియ్యం, ఇలా పేదల కోసం ఎమ్మార్పీఎస్ అందించిన ప్రజా సంక్షేమపథకాలవిషయాలనుఈసభలోవివరించారు.

పేదల ప్రక్షపాతిగా ఒక పేదవాడిని పేదవాడి కష్టాలు తెలిసిన వాడినై పేదల సమస్యలపై పోరాడుతానని గతంలో పోరాడి సాధించుకున్న చరిత్ర ఎమ్మార్పీఎస్ కు ఉందని ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా ముందుకు వెళ్తామని తెలిపారు.13 ఆగస్టు హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరిగే వికలాంగుల మరియు చేయూత పెన్షన్దారుల మహా గర్జన సభకు లక్షలాదిగా కదలి రావాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్ వినయ్,ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ,కళా మండలి నాయకులు ఎన్ వై అశోక్ మాదిగ,విహెచ్ పిఎస్ జిల్లా ఇన్చార్జి నరసింహ,ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ప్రణయ్ మాదిగ,బచ్చులకూర స్వామి,సిల్వేరి శ్రీను,కేశవ్ అంజి,యాదగిరి,సలోమి, పరశురాం,బాల నరసింహ, లతోపాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని పెన్షన్ దారులు, వికలాంగులు ఈ సభలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కమిటీలు రద్దు చేయండి: టీజేఎస్ఎస్

- **నిబంధనలు కఠిన తరం చేయండి జర్నలిజాన్ని కాపాడండి**
- **10 పాసై, జర్నలిజం చేసిన వాళ్ల అందరికీ పరీక్షలు పెట్టి అక్రిడేషన్ జారీ చేయండి**
- **టోల్గేట్ ల వద్ద రిపోర్టర్లకు ఉచిత ప్రయాణం కల్పించండి**
- **అనారోగ్యానికి గురైన రిపోర్టర్ల ఆసుపత్రి బిల్లులో సగం అకాడమీ భరించాలి**
- **మరణించిన జర్నలిస్టు కుటుంబానికి 5 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి**
- **అక్రిడేషన్ జారీలో 20 శాతం మంది రిపోర్టర్లకే న్యాయం జరుగుతుంది**
- **80 శాతం అక్రిడేషన్ కార్డులు అనర్హులకు ఇచ్చి పక్కదారి పడుతున్నాయి**
- **అక్రిడేషన్ కార్డులు అమ్ముతున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోండి**

**హైదరాబాద్: జనసముద్రం న్యూస్ జూలై 17**

తెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అక్రిడేషన్ కార్డులు రాకపోవడంపై తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. అదే కాకుండా గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డు జారీలో అనేక అవకతవకలు జరిగాయని ప్రస్తుతంమీ ఆధ్వర్యంలో అలాంటి ఆవకాతవాకాలకు అవకాశం ఇవ్వకుండా పారగదర్శకంగా సమాచార శాఖ నియమ నిబంధనల ప్రకారము అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం తరపున ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కమిటీలు అంటూ పెట్టి అక్రిడేషన్ కార్డులను ఆయా కమిటీల సభ్యులకు ఇచ్చుకొని నిజమైన జర్నలిస్టులకు ఇవ్వకుండా తప్పుదోవ పట్టించి అర్హత లేని వాళ్లకు అక్రిడేషన్ కార్డులు జారీ చేసినారు ఇదే కాకుండా జర్నలిజం విద్య చదివిన వాళ్లకు కూడా అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా తమ యూనియన్ లో ఉన్న వారికే ఇప్పించుకున్నారు ఇది తెలంగాణలో అనేక జిల్లాలలో జరిగిన పరిస్థితి. నిజమైన జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో అన్యాయం జరిగింది.ఇదేకాకుండా కొన్ని పత్రిక యజమాన్యాలు అంగట్లో సరుకు లాగా అక్రిడేషన్ కార్డులను 20వేల నుండి 50 వేల వరకు అమ్ముకున్నారని కొన్ని పత్రిక యజమాన్యాలు అక్రిడేషన్ కార్డులు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని ఇప్పటికీ ఇప్పించలేదన్నారు. ఇలా అక్రిడేషన్ కార్డుల కోసం అవినీతి బాగా జరుగుతుంది అందుకోసమే డిపిఆర్ఓల సమక్షంలో పదవ తరగతి పాసైన రిపోర్టర్ నుండి జర్నలిజం డిగ్రీ చదివిన రిపోర్టర్ల వరకు రాత పరీక్షలు నిర్వహించి పాసైన వాళ్లకు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని దానితో నిజమైన జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని అంగట్లో ఇష్టరాజ్యంగా అక్రిడేషన్ల జారీ జరగదని సూచించారు. అక్రిడేషన్ కార్డులు అమ్ముకోవడం వల్ల నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు లభించక చాలా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొబ్బరి బొండాలు అమ్మే వ్యక్తులకు, వాహనాలు రిపేర్ చేసే వ్యక్తులకు చివరికి సర్పంచులకు కూడా గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డులు జారీ చేశారు అంటే పరిస్థితి ఎంత అధ్వాన్న స్థితికి దిగజారిపోయిందో ఇదంతా అక్రిడేషన్ కమిటీ సభ్యుల కనుసైగల్లోనే జరిగింది. కాబట్టి అక్రిడేషన్ కమిటీలను రద్దుచేసి కేవలం డిపిఆర్ఓ ల ఆధ్వర్యంలోనే అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తే అర్హులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అక్రిడేషన్ కలిగిన రిపోర్టర్లకు టోల్ గేట్ల వద్ద పాసులు మంజూరు చేయాలని వార్తల కోసం రాష్ట్రవ్యాప్తంగా సంచరించే జర్నలిస్టులు చాలామంది



ఉన్నారు వాళ్లకు ఈ ఇలాంటి వెలుసుబాటు కలిగించాలని కోరారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ జర్నలిస్టుల సంక్షేమం కోసం 100 కోట్లు విడుదల చేశారని చెప్పుకున్నారు కానీ కేవలం 42 కోట్లు జారీ చేసి మిగిలిన నిధులు ఇవ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ పత్రికలలో విధులు నిర్వహించే ప్రతి జర్నలిస్టు అనారోగ్యాలకు గురై ఆస్పత్రులలో లక్షలు ఖర్చు చేస్తున్న జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ తరఫున ఆసుపత్రి బిల్లులలో సగం డబ్బులు ప్రెస్ అకాడమీ భరించాలని కోరారు. జర్నలిస్టులు మరణిస్తే వాళ్ళ కుటుంబానికి ప్రెస్ అకాడమీ తరఫున 5 లక్షల రూపాయలు అందించాలని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం కోరుతుంది. జర్నలిస్టుల పిల్లలకు డిగ్రీ వరకు ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలలో ఉచిత విద్య అందించే విధంగా జీవో ఇచ్చే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, అధికార ప్రతినిది బాపట్ల కృష్ణమోహన్, వైస్ ప్రెసిడెంట్ ఆకుల కిరణ్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ సంతోష్ రాజ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై రూపొందించిన పోస్టల్ స్టాంప్ ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

## డాక్టర్ రామక శ్రీనివాసన్ అభినందించిన కేంద్రమంత్రి

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 16:**
**( కోహెడ ప్రసాదరావు)**

సిపిఆర్ పై రూపొందించిన పోస్టల్ స్టాంప్ ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బుధవారం ఆవిష్కరించారు.

అకస్మాతుగా గుండె ఆగి పడిపోయిన వ్యక్తిని చేతులతో చాతీ మర్ధన చేసి తిరిగి బతికించే సి పి ఆర్(కార్డియో పల్మొనరీ రీససిటేషన్) ప్రక్రియపై గత మూడు దశాబ్దాలుగా అవిశ్రాంతంగా శిక్షణ ఇస్తూ, ఎన్నో అవార్డులు అందుకున్న డాక్టర్ రామక శ్రీనివాస్ సేవలు అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. సీపీఆర్ ద్వారా ఎంతోమంది ప్రాణాలను నిలిపిన డాక్టర్ శ్రీనివాస్ ధన్యజీవి అని పేర్కొన్నారు. ప్రస్తుతం గుండె పోటు మరణాల సంఖ్య ఎక్కువైన నేపథ్యంలో ప్రతి ఇంటికి కనీసం ఒక్కరైనా సీపీఆర్ ప్రక్రియపై శిక్షణ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయానికి వచ్చిన డాక్టర్ శ్రీనివాస్ ఆయనని కలిశారు. సీపీఆర్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా రూపొందించిన స్టాంప్ ని కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింప జేశారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు సీపీఆర్ పై



పోస్టల్ స్టాంప్ ని ముద్రించడం నిజంగా అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ అకస్మాతుగా గుండె ఆగి పడిపోయిన వ్యక్తిని సాధారణంగా ఎవరైనా ఆసుపత్రికి తీసుకెళ్లడంలో ఏమాత్రం ఆలస్యమైనా చనిపోయే ప్రమాదముందన్నారు. కానీ గుండె ఆగిపోయి పడిపోయిన వెంటనే సీపీఆర్ చేస్తే రోగి లేచే అవకాశముందని, తర్వాత తీసుకుపోతే సకాలంలో వైద్యం అంది బతికుతారని చెప్పారు.

ఈమధ్య కాలంలో గుండెపోటు మరణాలు చాలా ఎక్కువ అయ్యాయని, ఆహారపు అలవాట్లు, సమస్యలు, మానసిక ఒత్తిడి వంటి కారణాలే ప్రధాన కారణమని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో ఇంటికి ఒకరుసిపిఆర్లో శిక్షణ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కపిలవాయి రవీందర్ తోపాటు పలువురు పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిగారిపల్లి గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమంలో మౌర్యా రెడ్డి మరియు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి ...

## మొట్టుకువాండ్లపల్లిలో రైతులకు సబ్సిడీ డ్రోన్లను పంపిణీ చేసిన టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి..





**సంబేపల్లి జనసముద్రం, న్యూస్ జూలై 17-**

మండలంలోని నాగిరెడ్డిగారి పల్లి పంచాయతీ, మొట్టుకువాండ్లపల్లి, హరిజనవాడ లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ డ్రోన్లను పంపిణీ చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి వారి మేనల్లుడు మౌర్య రెడ్డి. తర్వాత గ్రామలలో ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య మీరైనా తీర్చండి



**జనసముద్రం న్యూస్ జూలై 17**
**చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా**

మెదక్ జిల్లాకు నూతనంగా వచ్చిన SE నారాయణ నాయక్ గారిని కల్సి ఖాజాపూర్ తండా గ్రామ ప్రజలు గాలి, వాన వల్ల తండా ప్రజలు పడే కరెంటు కష్టాలను వివరించి తెలియజేసీ మెమోరాండం తో పాటు సన్మానం చేయడం జరిగింది. తండా సమస్యను వీలయినంత తొందరలో పరిస్కారం చేయడానికి కృషి చేస్తాను అని SE నారాయణ నాయక్ గారు తెలియజేశారు.ఈ కార్యక్రమం శివ, బాబు నాయక్, సూర్య ప్రకాష్ , నరేష్ పాల్గొన్నారు






Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram